మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | బుధవారం | 29-10-2025 | సంపుటి : 14 | సంచిక :142 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Wednesday | 29-10-2025 | Volume :14 | Issue:142 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## సొంత జిల్లాకు సీఎం
# తీరని అన్యాయం



**జడ్చర్ల, అక్టోబర్ 28 (నమస్తే హైదరాబాద్) :** సొంత జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి తీరని అన్యాయం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన కరివెన రిజర్వాయర్‌ను సందర్శించి కవిత మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చారిత్రక అన్యాయం చేస్తున్నారని.. జిల్లా ప్రజలు ముఖ్యమంత్రిని, కాంగ్రెస్ పార్టీని క్షమించరని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టలను సుప్రీంకోర్టు సస్పెన్షన్‌లో పెట్టినా.. రివ్యూ పిటిషన్ వేయకపోవటం దారుణమని మండిపడ్డారు. సీడబ్ల్యూసీ ప్రాజెక్టల పర్మిషన్ ఆపేసి లిస్ట్ లోంచి తీసేసినా కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవటం లేదన్నారు. వెంటనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఇవాళ మహబూబ్ నగర్ జిల్లాకు వచ్చినట్లు తెలిపారు కవిత. మహబూబ్ నగర్ జిల్లాకు నీరిచ్చే వరప్రదాయని కృష్ణానది అని కొనియాడారు. తెలంగాణ సిద్ధించిన తర్వాత అలాంటి కృష్ణానదిపై పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ డిజైన్ చేసుకోవటం జరిగిందని చెప్పారు. కేసీఆర్ హయాంలోనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పనులు 80 శాతం పూర్తి అయ్యాయని వివరించారు.

2లో





# వచ్చే ఏడాది నుంచే...

**ఖమ్మం, అక్టోబర్ 28 (నమస్తే హైదరాబాద్) :** రాష్ట్ర విద్యా వ్యవస్థను గేమ్ చేంజర్‌గా మార్చే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా మధిర క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో విద్యా రంగంపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. విద్యా రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలవాలన్న దృష్టితో సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని చెప్పారు. ఆ దిశగా ఆర్థిక శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. గ్రామీణ యువత పోటీ పరీక్షల కోసం దూరప్రాంతాలకు వెళ్లి ఖర్చులు పెట్టాల్సిన అవసరం లేకుండా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. డిజిటల్ లైబ్రరీ, నిష్ణాతులైన అధ్యాపకులచే ఆన్‌లైన్ కోచింగ్, పోటీ పరీక్షలకు అవసరమైన మొత్తం స్టడీ మెటీరియల్ ఈ సెంటర్లలో అందుబాటు లోకి తీసుకొస్తామన్నారు. ఖమ్మం జిల్లాలో ఐదు ప్రదేశాల్లో ఇవి ప్రారంభించేందుకు చర్యలు వేగవంతం చేశామని చెప్పారు. పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ అందించేందుకు కూడా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని భట్టి (%ణవజూబ్ఎ జవీ దీష్ట్రఘ్ అ ఎఅనతీఖఎఖతీఎఖ%) ప్రకటించారు. మారుతున్న పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా, పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజనీరింగ్ కళాశాలలుగా దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రతి మండలంలో మూడు ప్రభుత్వ పాఠశాలలను మోడల్ స్కూళ్లుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌలిక వసతులు, బోధనా సౌకర్యాలు పెంచుతున్నామని స్పష్టం చేశారు. ప్రతి పది గ్రామాలకు ఒక పాఠశాలను గుర్తించి అప్‌గ్రేడ్ చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ఇంటర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని స్థానిక సీఎస్ఆర్ నిధుల ద్వారా అందించే విధంగా సూచనలు ఇచ్చామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల పైన సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసి విద్యుత్‌లో స్వయం సమృద్ధిని సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

## హైదరాబాద్ నగరం
# ప్రపంచ సినీ పరిశ్రమకు వేదిక కావాలి





**హైదరాబాద్, అక్టోబర్ 28 (నమస్తే హైదరాబాద్) :** భారత్ ఫ్యూచర్ సిటీలో సినీ పరిశ్రమకు ప్రాధాన్యం ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సినీ కార్మికుల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయి పాఠశాలలు నిర్మిస్తానని ఉద్ఘాటించారు. సినీ కార్మికుల పిల్లలకి ఉచితంగా చదువు చెప్పిస్తామని నొక్కిచెప్పారు. ఇవాళ(మంగళవారం) యూసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్‌లో సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని సినీ ప్రముఖులు సన్మానించారు. సీఎం రేవంత్‌రెడ్డి సన్మాన సభకు సినీ ప్రముఖులు భారీగా తరలివచ్చారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. చౌకగా భూములు కేటాయించారు..

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఒకప్పుడు తెలుగు పరిశ్రమని మదరాసి అని పిలిచేవారని చెప్పుకొచ్చారు. తెలుగు పరిశ్రమను హైదరాబాద్‌కు తరలించాలని.. ఆనాటి సీఎం మర్రి చెన్నారెడ్డి తీవ్రంగా కృషి చేశారని తెలిపారు. ఎన్టీఆర్, ఏఎన్నార్, కృష్ణ వంటి వారిని మర్రి చెన్నారెడ్డి సంప్రదించి తెలుగు పరిశ్రమ హైదరాబాద్‌కు వచ్చేందుకు కృషి చేశారని ఉద్ఘాటించారు. చిత్రపురి కాలనీకి ప్రపంచస్థాయి గుర్తింపునకు ఆనాటి నాయకులు కృషి చేశారని తెలిపారు. చిత్రపరిశ్రమను ప్రోత్సహించాలని తక్కువ ధరకే స్టూడియోలకు భూములు ఇచ్చామని నొక్కిచెప్పారు. రామానాయుడు, పద్మాలయా, అన్నపూర్ణ స్టూడియోలకు అప్పటి సీఎంలు చౌకగా భూములు కేటాయించారని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి.

సినీ కార్మికుల శ్రమ, కష్టం నాకు తెలుసు..

కళాకారులను గౌరవించాలని 1964లో నంది అవార్డు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాకారులకు కావాల్సింది డబ్బు కాదు.. జనం కొట్టే చపట్లు.. కప్పే దుప్పట్లు. సినీ కార్మికుల శ్రమ, కష్టం నాకు తెలుసు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పదేళ్లు అవార్డులు ఇవ్వలేదు. మేము అధికారంలోకి వచ్చాక గద్దర్ పేరు మీద సినీ అవార్డులు ఇచ్చాం. హైదరాబాద్ నగరం ప్రపంచ సినీ పరిశ్రమకు వేదిక కావాలనేది నా సంకల్పం. హైదరాబాద్ నగరం ఐటీ, ఫార్మా పరిశ్రమలకి వేదిక ఎలాగో.. ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతే. మీరు అండగా ఉంటే హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకువస్తా' అని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు.

వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు..'హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్‌సిటీలో, హైదరాబాద్‌లో.. షూటింగ్‌లు జరిగేలా బాధ్యత తీసుకుంటాం. సినీ కార్మికుల కోసం మా ప్రభుత్వ తరఫున చేయగలిగిన పనులు చేస్తాం.

2లో

## హరీష్ రావు ఇంట్లో
# విషాదం..

**హైదరాబాద్, అక్టోబర్ 28 (నమస్తే హైదరాబాద్) :** మాజీ మంత్రి హరీష్ రావు ఇంట్లో విషాదం చోటుచేసుకుంది. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మృతి చెందారు. దీంతో తన్నీరు కుటుంబంలో ఒక్కసారిగా విషాదఛాయలు ఆలుముకున్నాయి. ఈ వార్త తెలుసుకున్న బీఆర్ ఎస్ నేతలు, రాజకీయ ప్రముఖులు, నాయకులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు సత్యనారాయణ భౌతికకాయానికి నివాళులర్పించేందుకు పార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు హరీష్ రావు ఇంటికి చేరుకుంటున్నారు. హైదరాబాద్‌లోని క్రిన్స్‌విల్లాస్‌లో సత్యనారాయణ పార్థివ దేహాన్ని ఉంచినట్లు సమాచారం.

## రైతులకు గుడ్ న్యూస్..
# ఎరువులపై కిషన్‌రెడ్డి కీలక ప్రకటన



**ఢిల్లీ, అక్టోబర్ 28 (నమస్తే హైదరాబాద్) :** ఎరువుల ఉత్పత్తి కంపెనీలకు న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలన్న కేంద్ర కేబినెట్ నిర్ణయంపై.. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ఇవాళ(మంగళవారం) పత్రికా ప్రకటన విడుదల

2లో

## మావోయిస్టులకు బిగ్ షాక్..
# అగ్రనేతల లొంగుబాటు





**హైదరాబాద్, అక్టోబర్ 28 (నమస్తే హైదరాబాద్) :** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ తో మావోయిస్టులు వరసగా లొంగిపోతున్న సంగతి తెలిసిందే. తాజాగా అదే బాటలో మరికొంతమంది మావోయిస్టు అగ్రనేతలు చేరారు. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మావోయిస్టు అగ్రనేతలు ఇవాళ (మంగళవారం) లొంగిపోయారు. డీజీపీ ఎదుట మావోయిస్టు కేంద్ర కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న,

2లో

# సొంత జిల్లాకు సీఎం తీరని అన్యాయం చేస్తున్నారు: కవిత

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా సరే ప్రాజెక్ట్ ఒక్క అడుగూ ముందుకుపడలేదని విమర్శించారు. ఉదండాపూర్, కరివెనలో ఒక తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నార్లపూర్– ఏదుల టన్నెల్ పనులను చేయటం లేదన్నారు. ఒక పక్క ఉన్న నీళ్లను వాడుకోవటం లేదని.. మరో పక్క ఆల్మట్టి ఎత్తు పెంచితే మాట్లాడటం లేదని దుయ్యబట్టారు. తక్షణమే పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# హైదరాబాద్ నగరం ప్రపంచ సినీ పరిశ్రమకు వేదిక కావాలి: సీఎం రేవంత్

సినీ కార్మికుల కోసం వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నాం. సినీ కార్మికుల వెల్ఫేర్ ఫండ్‌లో మా ప్రభుత్వం తరపున రూ.10కోట్లు డిపాజిట్ చేస్తాం. సినిమా టికెట్లు పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో 20 శాతం కార్మికులకు ఇవ్వాలి. కార్మికులకు లాభాల్లో 20 శాతం ఇస్తేనే టికెట్ల ధరలు పెంచుకునేందుకు జీవో ఇస్తాం. సినీ కార్మికుల భవన్ నిర్మాణానికి స్థలం ఇస్తాం. త్వరలోనే సినీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం. సినీ కార్మికుల అసోసియేషన్‌తో మాట్లాడి స్థలాలు ఇస్తాం. ఫైటర్స్, సినీ కార్మికుల ప్రాక్టీస్‌కు ఫ్యూచర్ సిటీలో ఏర్పాట్లు చేస్తాం. సినీ కార్మికుల సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది. నవంబర్ చివరి వారంలో సినీ కార్మికులతో మాట్లాడతాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# రైతులకు గుడ్ న్యూస్.. ఎరువులపై కిషన్‌రెడ్డి కీలక ప్రకటన

చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం గత 11 ఏళ్లుగా కారక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఈ క్రమంలో ఇవాళ(మంగళవారం) కేంద్ర కేబినెట్ మరో చారిత్రక నిర్ణయం తీసుకుందని తెలిపారు. రైతులపై ఎరువుల ధరలు భారం పడకుండా, ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రూ.37,952 కోట్ల న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలని నిర్ణయించిందని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి . అంతర్జాతీయంగా వివిధ కారణాలతో ఎరువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ.. ఈ ధరల ప్రభావం ఏమాత్రం రైతులపై పడకుండా చర్యలు తీసుకుంటోందని చెప్పుకొచ్చారు. ఈ ప్రయత్నంలో భాగంగా.. ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై పడుతున్న భారాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తోందని వెల్లడించారు కిషన్‌రెడ్డి.ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో ఇవాళ సమావేశమైన కేంద్ర కేబినెట్.. 2025–26 రబీ సీజన్‌కు సంబంధించి.. డై అల్యూమినియం ఫాస్పేట్ , మోనో అల్యూమినియం ఫాస్పేట్ , మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ ట్రిపుల్ సూపర్ ఫాస్పేట్ , 3 గ్రేడ్స్ ఆఫ్ సింగిల్ సూపర్ ఫాస్పేట్ , పొటాష్ డెరైవ్డ్ మొలాసెస్ అల్యూమినియం సల్ఫేట్ వంటి దాదాపు 28 ఫెర్టిలైజర్స్‌ను ఉత్పత్తి చేసే కంపెనీలకు (న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ) అమలు చేయాలని నిర్ణయించిందని వివరించారు కిషన్‌రెడ్డి. ఇందుకోసం.. అంతర్జాతీయంగా పెరిగిన ధరలతో ఈ ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై భారం పడకుండా.. లో భాగంగా.. 2025 – 2026 రబీ సీజన్ కోసం రూ.37,952 కోట్లు కేటాయిస్తున్నట్లు కేబినెట్ నిర్ణయించిందని వెల్లడించారు. ఇది ఎరువులు ఉత్పత్తి కంపెనీలకు కూడా భారం పడకుండా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పుకొచ్చారు కిషన్‌రెడ్డి .

కరోనా సమయంలో అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్పటికీ.. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, దీని ప్రభావం రైతులపై పడకుండా.. ఆ భారాన్ని కేంద్రమే భరించిందని స్పష్టం చేశారు. దీంతో.. రూ.1,350లకే.. 50 కేజీల బస్తా రైతుకు అందిందని వివరించారు. ఆ తర్వాత కూడా.. ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ ధర పెరగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. కరోనానంతర పరిస్థితుల్లోనూ, అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల కారణంగా.. ఎరువుల తయారీ కంపెనీలపై ఆర్థికభారాన్ని కేంద్ర ప్రభుత్వం తగ్గిస్తోందని చెప్పుకొచ్చారు కిషన్‌రెడ్డి .

దీనికితోడు, 2025 సంవత్సరానికి గానూ.. మార్చ్, జూలై నెలల మధ్యలో అంటే.. 5 నెలల్లోనూ.. ఫర్టిలైజర్ల ఇన్‌పుట్ కాస్ట్ దాదాపు 25శాతం వరకు (ఉదాహరణకు మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ – పెరిగిందని తెలిపారు. ఈ భారం ఎరువుల ఉత్పత్తుల కంపెనీలపై పడకుండా.. ద్వారా.. పరిహారం అందించేందుకు కేంద్రప్రభుత్వం దశలవారిగా నిధులను విడుదల చేస్తోందని వెల్లడించారు. ఇవాల్టి కేంద్ర కేబినెట్ రూ. 37,952 కోట్లను 2025–26 రబీ సీజన్ కోసం విడుదల చేయాలని నిర్ణయంచడాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి .

ఎలాంటి పరిస్థితుల్లోనైనా.. మన రైతులకు ఎరువుల కొరత ఉండకూడదనే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం ఆలోచన చేస్తోందని చెప్పుకొచ్చారు. ఇందులో భాగంగానే.. రష్యా – ఉక్రెయిన్ యుద్ధ సమయం, ఆ తర్వాత నెలకొన్న జియోపొలిటికల్ సమస్యల సందర్భంలోనూ.. ఎరువుల కొరత దేశంలో లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. దీని వల్ల తెలంగాణ రైతులకు కూడా మేలు జరుగుతోందని చెప్పుకొచ్చారు కిషన్‌రెడ్డి. తెలంగాణలోనూ.. రైతుల అవసరాలకు అనుగుణంగా సరిపోయే యూరియాను కేంద్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని స్పష్టం చేశారు. 2025 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి.. 9.8 లక్షల మెట్రిక్ టన్నుల డిమాండ్ ఉండగా.. కేంద్ర ప్రభుత్వం.. 10.28 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను అందుబాటులో ఉంచిందని వెల్లడించారు. మొత్తంగా 9.79 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్ముడైనట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలిపిందని అన్నారు. గతేడాది ఖరీఫ్‌తో పోలిస్తే.. 13వేల మెట్రిక్ టన్నుల ఎక్కువగా అమ్ముడయ్యాయని వివరించారు. వివిధ రాష్ట్రాల్లోని ఎరువుల తయారీ కంపెనీల నుంచి ఎరువులను సేకరించడంతోపాటుగా.. విదేశాల నుంచి పెద్దఎత్తున దిగుమతి చేసుకోవడం ద్వారా.. దేశంలో యూరియా కొరత తగ్గించేందుకు కేంద్రం చొరవతీసుకుందని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి .

# మావోయిస్టులకు బిగ్ షాక్.. అగ్రనేతల లొంగుబాటు

చంద్రన్న, మావోయిస్టు రాష్ట్ర కమిటీ మెంబర్ బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ లొంగిపోయారు. అయితే, పుల్లూరి ప్రసాద్ రావుపై రూ.25 లక్షల రివార్డు ఉంది. అలాగే, బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్‌లపై రూ.20 లక్షల రివార్డు ఉంది. అయితే, అజ్ఞాతంలో 64 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. ఇప్పటివరకు మొత్తం 427 మంది మావోయిస్టులు లొంగిపోయారు. అందులో 8 మంది రాష్ట్ర కమిటీ, మరో ఇద్దరు కేంద్ర కమిటీ మెంబర్లు లొంగిపోయారు. 9 మంది మాత్రమే తెలంగాణలో, మిగిలిన వారు వేరే రాష్ట్రాల్లో ఉన్నారు. సెంట్రల్ కమిటీలో 5 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. 10 మంది స్టేట్ కమిటీ మెంబర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 20 మంది డిస్ట్రిక్ కమిటీ, 14 మంది ఏరియా కమిటీల్లో, 10 మంది తెలంగాణ కమిటీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిశారు: డీజీపీ శివధర్ రెడ్డి

మావోయిస్టులు చంద్రన్న, బండి ప్రకాశ్ అజ్ఞాతం వీడారని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పిలుపు మేరకు.. మావోయిస్టులు అజ్ఞాతం నుంచి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలిశారని పేర్కొన్నారు. పుల్లూరి ప్రసాద్ రావుది పెద్దపల్లి జిల్లా అని తెలిపారు. చంద్రన్న15 ఏళ్లు కేంద్ర కమిటీ సభ్యుడిగా పనిచేశారని గుర్తుచేశారు. చంద్రన్న మొదట రాడికల్ స్టూడెంట్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారని వెల్లడించారు డీజీపీ శివధర్ రెడ్డి.

1980లో కిషన్‌జీకి కొరియర్‌గా చంద్రన్న పనిచేశారని గుర్తుచేశారు. 2008లోనే కేంద్ర కమిటీ మెంబర్‌గా చంద్రన్న ఉన్నారని తెలిపారు. 2024 డిసెంబర్ వరకు తెలంగాణ రాష్ట్ర కమిటీ సెక్రటరీగా ఆయన ఉన్నారని వివరించారు. అక్టోబరు 21వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చంద్రన్న జన జీవన స్రవంతిలో కలిశారని చెప్పుకొచ్చారు. చంద్రన్న ఆరోగ్యం కూడా సహకరించకపోవడంతో అజ్ఞాతం వీడారని పేర్కొన్నారు డీజీపీ శివధర్ రెడ్డి.

మావోయిస్టు పార్టీలో చీలిక వచ్చింది: పుల్లూరి ప్రసాద్ రావు

మావోయిస్టు పార్టీలో చీలిక వచ్చిందని లొంగిపోయిన మావోయిస్టు కేంద్ర కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న తెలిపారు. తీవ్ర అనారోగ్య కారణాలతో తాను జనజీవన స్రవంతిలో కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటి నుంచి ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని వెల్లడించారు. మావోయిస్టు భావజాలానికి తానెప్పుడూ కూడా విజ్ఞుడినేనని స్పష్టం చేశారు. మావోయిస్టు పార్టీలో వచ్చిన విభేదాలు, చీలికలతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు. నక్సలైట్లు తమ సోదరులని.. లొంగిపోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి పిలుపుమేరకు తాము ప్రజలతో కలిసి పని చేయాలని భావించామని పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు మేరకు సరెండర్ అయ్యామని పుల్లూరి ప్రసాద్ రావు స్పష్టం చేశారు.

అభివృద్ధిలో కలిసి పనిచేయడానికి లొంగిపోయాం..

'మాది లొంగుబాటు కాదు.. అభివృద్ధిలో కలిసి పనిచేయడానికి లొంగిపోయాం. ఇప్పటివరకు ఉద్యమంలో పీడిత ప్రజల కోసమే పని చేశాను. భవిష్యత్తులో కూడా ప్రజల కోసమే పని చేస్తాను. మా సిద్ధాంతం ఓడిపోలేదు, ఓడించడం ఎవరితరం కాదు. మా భావాజాలంతో భవిష్యత్తులో మరింత మంది ముందుకు వచ్చే అవకాశం ఉంది. ప్రజల మధ్య ఉండి నేను సేవ చేయాలనుకున్నాను. మావోయిస్ట్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా తిప్పర్తి అలియాస్ దేవ్‌జీని ఎన్నుకున్నారు. దేవ్‌జీని నేను సపోర్ట్ చేస్తున్నాను. ఆయుధాలను పార్టీకి ఇచ్చి లొంగిపోయాను. కేంద్రప్రభుత్వం చేపట్టిన కగార్ ఆపరేషన్‌తో మేము లొంగిపోయాం. సీఎం రేవంత్‌రెడ్డి చెప్పడంతోనే మేము లొంగిపోయాం. రేవంత్‌రెడ్డి సూచనలతోనే జనజీవన స్రవంతిలోకి వస్తున్నాం. ఇది లొంగుబాటు కాదు.. రాబోయే రోజుల్లో ప్రజల కోసమే వస్తున్నాం. నేను ఏమి ఆశించడం లేదు. చాలామంది మావోయిస్టులు చనిపోయారు.. మా సిద్ధాంతం మేరకు ముందుకెళ్తున్నాం. మావోయిస్టు పార్టీలో అంతర్గత చీలికలు జరిగాయి. దేవోజి సీపీఐ మావోయిస్టు కార్యదర్శిగా ఉన్నారు. ఎవరి మార్గం వాళ్లు ఎంచుకున్నారు.. మేము లొంగిపోవాలని అనుకున్నాం. సోనీ మమ్మల్ని వ్యతిరేకిస్తోంది. దేశమంతా పనిచేయడానికి కేడర్ ఉంది' అని పుల్లూరి ప్రసాద్ రావు పేర్కొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తిరుమలగిరిలో 400 మందికి ఉచిత వైద్య సేవలు

**తిరుమలగిరి, అక్టోబర్ 28 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రం లో లయన్స్ క్లబ్ తిరుమలగిరి ఆధ్వర్యంలో లయన్ డా. మురళీధర్ అధ్యక్షన నాలుగు వందలు (400)మంది రోగులకు పది మంది స్పెషలిస్ట్ డాక్టర్ లతో మెడికల్ స్క్రినింగ్ చేసి, రక్త పరీక్షలు చేసి, ఉచితంగా మందుల పంపిణి చేసినారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఎంఆర్ఓ పి హరి ప్రసాద్ మరియు డాక్టర్స్ ల కు సన్మానం చేసినారు.ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ గవర్నర్ లయన్ డా చంద్రశేఖర్ ఆర్యా , లైన్ పూర్వ గవర్నర్ లైన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి లైన్ లక్ష్మి నరసింహ రావు ఫస్ట్ వాయిస్ గవర్నర్ లయన్ సుధాకర్ రెడ్డీ , లయన్ హరికృష్ణ రెడ్డీ రీసన్ చైర్మన్ తామర షరీష్ జోన్ చైర్మన్ లైన్ నవీన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా మురళీధర్ , క్లబ్ సెక్రటరీ లయన్ డా రమేష్ నాయక్ , క్లబ్ ట్రజరర్ లయన్ బి సుంధర్, క్యాబినెట్ మెంబర్స్ లైన్ డాక్టర్ కోటాచలం లైన్ జలగం రామచంద్రన్ గౌడ్ లైన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు లైన్ పద్మా రెడ్డి లైన్ సోమేష్ పూర్వ ప్రెసిడెంట్స్ వివిధ విభాగం డాక్టర్స్,



లయన్స్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


# ఎన్ డి సి ఎం యస్, పి ఎ సి ఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన చైర్మన్ చామంతి నరేష్






**తిరుమలగిరి, అక్టోబర్ 28 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** తిరుమలగిరి మండల కేంద్రం మర్రికుంట తండా, బండ్లపల్లి, తాటిపాముల, సిద్ది సముద్రం గ్రామపంచాయతీల లో ఎన్ డి సీ ఎం యస్ (నాగార్జున జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ), పి ఎ సి యస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ) ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్, పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ఒక్క కింటాకు 2389 రూపాయల చొప్పున ప్రతి గింజ ను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో ఇచ్చిన హామీ ప్రకారం వరి ధాన్యం సన్నగింజలకు క్వింటాకు 5 00 రూపాయలు బోనస్ చెల్లిస్తుంది అని అన్నారు. రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని అన్నారు . రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి సహకరించాలని అన్నారు. రైతులు వరి కళ్ళంలోనే ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ముఖ్యమంత్రి ప్రకటించిన మద్దతు ధరను రైతులు అందరూ పొందాలని కోరారు. వర్ష సూచనలు ఉన్నందువల్ల ప్రతిరోజు ధాన్యంపై తర్పాలి కవర్ను కప్పి ఉంచాలని తెలిపారు. వరి ధాన్యాన్ని తగినంత తేమశాతం వచ్చిన తర్వాతనే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు అందరూ సహకరించాలని అన్నారు. తగిన తేమ శాతం వచ్చిన వరి ధాన్యం ను కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఇష్టానుసారంతో వరి ధాన్యాన్ని తోకం కాంటాలు వేసి ధాన్యం తలు, తేమ ఉన్నదని రైతులకు ఇబ్బంది కలిగించదని, రైతులకు మోసం చేయకూడదని కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల తహసీల్దార్ హరిప్రసాద్, వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రావు, రెవిన్యూ అధికారి సుజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దారావత్ జుమ్మిలాల్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు బానోతు భాస్కర్ , నాయిని కృష్ణ, ధరావతు రాజశేఖర్, డి.టీకం, మున్సిపాలిటీ అధ్యక్షులు పెరలా వీరేష్, జిల్లా నాయకులు కందుకూరి అంబేద్కర్, యువజన నాయకులు బానోతు శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్లు బానోతు కృష్ణ నాయక్, లౌడియా రంజా, రైతులు బానోతు రాందాన్ నాయక్, నిమ్మ నాయక్, మాలోతు సోమ్లానాయక్, దారావతు తేజ్యానాయక్, వాల్య నాయక్, భానోతు దేవా, వెంకన్న, రాజు, సుమన్,దూపటి వెంకన్న, సిందాల వెంకన్న, తాతరబోయిన నారాయణ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న నకిలీ చిట్ ఫండ్స్ చిట్టీల వ్యాపారం డైలీ ఫైనాన్స్ జోరుగా మూడు పువ్వుల కొనసాగుతున్న అక్రమ వ్యాపారం....




**నమస్తే హైదరాబాద్** నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా జోరుగా కొనసాగుతున్న చిట్టిల వ్యాపారం నో రిజిస్ట్రేషన్... పేరుకు అడ్డా జిల్లా అది నాగర్ కర్నూల్ జిల్లావ్యాప్తంగా. రిజిస్ట్రేషన్ ఉండదు పర్మిషన్ ఉండదు ఏదైతే మాకేంటి పైసా ఫేక్ తమాషా దేఖ్.. అంటున్న చిట్టి వ్యాపారస్తులు.. తెలంగాణ వారే కాదు ఆంధ్ర వాళ్ళ హస్తం కూడా ఎక్కువైపోయింది. పల్లెటూర్లలో ఇంటి ఇంటికి తిరిగి ఫైనాన్సు ఇవ్వడంతో పాటు చిట్టిల వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇటీవల బిజినెస్ వ్యాపారాలు లేకపోవడంతో జోరందుకున్న చిట్టీల డైలీ ఫైనాన్స్ దందాల ఆగడాలు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడా దాడులు జరిగిన కూడా అక్రమంగా ఇలాంటి అక్రమ వ్యాపారాల పైన డైలీ ఫైనాన్స్ చిట్టి వ్యాపారం పై కేసులు కూడా నమోదు అవుతున్నాయి. కానీ నాగర్ కర్నూల్ జిల్లాలో మాత్రం ఇప్పటివరకు ఒక కేసు కూడా నమోదు కాలేదు అంటే దీనిని ఇంకా ఆంతర్యం ఏమిటో మరి అధికారులకే తెలియాలి... అధిక చక్రవడ్డీ. మితిమీరిన చక్రవడ్డీ. డైలీ ఫైనాన్స్ ఈ మధ్యకాలంలో మాడికేజీ కమిషన్ రూటే సపరేటు దీనికి తోడు రిజిస్ట్రేషన్ లేకుండా చిట్టి వ్యాపారాలు. ఏది ఏమైనా కొన్ని ఇల్లీగల్ గా



కొనసాగుతున్నాయి మరి అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు. అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ప్రజలు. తెలుసా లేక కనుసైగాలలో నడుస్తుందా. తెలిస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు చట్టం చుట్టం అయ్యిందా లేక. అధికారుల నాయకుల ఒత్తిడి ఏమైనా ఉందా దీనిని వెనకాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఏది ఏమైనా చిట్టి వ్యాపారులను డైలీ ఫైనాన్స్ను అరికట్టవలసిన బాధ్యత అధికారులపై ఉంది. దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి దీని వెనకాల ఎవరు ఉన్నా సరే చట్టపరంగా చర్య తీసుకుంటే బాగుంటుందని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# నేడు ఛలో కలెక్టరేట్ ముట్టడి కి పిలుపు

**విద్యార్థుల ఫీజు రియా%శీ%బర్స్ మెంట్ బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలి**

**బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు పందెన బోయిన మధు**



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) :** హలో విద్యార్థి ఛలో కలెక్టరేట్ ముట్టడికి నేడు తెలంగాణ బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. దేవరుప్పుల మండల బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం అధ్యక్షుడు పందెన బోయిన మధు ముదిరాజ్ మాట్లాడుతూ. విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. నేడు ఛలో కలెక్టరేట్ ముట్టడికి భారీ ఎత్తున బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం బయలుదేరాలని పిలుపునిచ్చారు. పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే వరకు బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం తరపున మా పోరాటం ఆగదని అన్నారు. విద్యార్థుల కోసం ఎంతవరకును పోరాడుతామని తెలిపారు.




# హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పద్మావతి నియామకం



**హైదరాబాద్, అక్టోబర్ 28 ( నమస్తే హైదరాబాద్):** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కు తెలంగాణ రాష్ట్రానికి చెందిన జె.పద్మావతి ని తెలంగాణా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా నియమించినట్లు హెడ్ సంస్థ చైర్మన్ మాధవ్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులైన జె.పద్మావతి మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా నియమించినందుకు చైర్మన్ మాధవ్, నా నియామకానికి కృషిచేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ లకు ధన్యవాదాలు తెలిపారు. నా శక్తి మేరకు సంస్థ ఎదుగుదలకు కృషి చేస్తానని బాధితులకు అండదండగా ఉంటానని, బాధితులకు న్యాయం లభించే లాగా పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు. పదవి బాధ్యతలు చేపట్టిన పద్మావతి కి సంస్థ సభ్యులు, పుర ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు.

# హరీష్ రావు తండ్రికి రేవంత్, కేసీఆర్ సంతాపం




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థింస్తున్నట్లు పేర్కొన్నారు. హరీష్ రావు కుటుంబానికి రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంతాపం ప్రకటించారు. తన బావతో తనకున్న అనుబంధాన్ని స్మరించుకుని, వారి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. సత్యనారాయణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సమాచారం తెలిసిన వెంటనే హరీష్ రావు కు ఫోన్ చేసి పరామర్శించిన కేసీఆర్, కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మరికాసేపట్లో వారి నివాసానికి వెళ్లి, దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులు అర్పించి, తన సోదరిని, కుటుంబ సభ్యులను కేసీఆర్ ఓదార్చనున్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు తండ్రి సత్యనారాయణ రావు మృతికి జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంతాపం వ్యక్తం చేశారు. సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ. హరీశ్ రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు కవిత ప్రకటించారు.

# ఆటో యూనియన్ నాయకులకు ఘట్కేసర్ ట్రాఫిక్ సిఐ పలు సూచనలు





**ఘట్ కేసర్, అక్టోబర్ 28 (నమస్తే హైదరాబాద్) :** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో పోలీసులు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఘట్కేసర్ ట్రాఫిక్ సిఐ మైసమ్మ గుట్ట ఆటో యూనియన్ నాయకులతో కలిసి పోలీస్ అమరవీరులను స్మరించుకున్నారు. అలాగే ఆటో డ్రైవర్లు పాటించవలసిన సూచనలు, జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సైలు విజయ్ కృష్ణమూర్తి, మైపాల్ రెడ్డి, ఏ ఎస్ ఐ తిరుపతి రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సీతారాం నాయక్, రవీందర్ రెడ్డి, సయ్యద్ ఇబ్రహీం, కానిస్టేబుల్ మల్లేష్ రవితేజ పాల్గొన్నారు.

# ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయంలో ఘట్కేసర్ లయన్ క్లబ్ ద్వారా ఉచిత కంటి పరీక్షలు







**ఘట్కేసర్ అక్టోబర్ 28 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో మున్సిపల్ ఆవరణలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సారా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ కన్న పరశురాం గౌడ్, మార్కెటింగ్ కృష్ణ జీవన్ బజాజ్, జిల్లా చీఫ్ అడ్మినిస్ట్రేటర్ చందగిరి ప్రసాద్, మేడిపల్లి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ వేముల నాధం గౌడ్ పాల్గొన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ కంటి పరీక్షలకు సంబంధించి మున్సిపల్ ఆఫీస్ లో సహకరించిన మున్సిపల్ కమిషనర్ రాజేష్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఎం ఎస్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ మౌలాలి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సుమారు 100 కు పైన మున్సిపల్ సిబ్బంది కి మరియు గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ లయన్ క్లబ్ మెంబర్స్, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా తిక్క సందీప్ కుటుంబాన్ని కలిసిన డీసీపీ పద్మజ





**ఘట్కేసర్ ,అక్టోబర్ 28 (నమస్తే హైదరాబాద్):** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా తిక్క సందీప్ కుటుంబాన్ని స్మరించుకున్న పోలీసులు.

ముఖ్యఅతిథిగా డిసిపి పద్మజ, అడిషనల్ డిసిపి వెంకట్ రమణ, ఎసిపి చక్రపాణి పాల్గొన్నారు.

తిక్క సందీప్ కు నివాళులు అర్పించి, సందీప్ అమ్మ, భార్యలను పరామర్శించి, చాలా తో సత్కరించి కొన్ని గిఫ్ట్ ఇవ్వడం జరిగింది.

వారు మాట్లాడుతూ అమరులను స్మరించుకోవడం మన బాధ్యతని, తమ వంతు సహాయంగా వారితో ఉన్నామనే భరోసా ఇవ్వాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్హెచ్ఓ బాలస్వామి, సిఐ రాజు, సీఐ గోవిందరాజు, ఎస్సైలు ప్రభాకర్, శేఖర్, రాఘవేంద్ర, పోలీస్ స్టాఫ్, ఎన్ ఎఫ్ సి నగర్ లోని ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రహమత్ నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేసిన మందముల పరమేశ్వర్ రెడ్డి





**జూబ్లీహిల్స్,అక్టోబర్ 28 ( నమస్తే హైదరాబాద్):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ లో రహమత్ నగర్ లో కార్పొరేటర్ ఈ ఎన్ రెడ్డి తో కలిసి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. . ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో ఆత్మీయంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ... కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరిస్తూ..ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతి గుర్తు పైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి కోరారు. తాము నిర్వహించిన ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు దాదాపు ఖరారు అయినట్లేనని వెల్లడించారు. పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ ఇప్పుడు ప్రజల మధ్య ఉండే ప్రజల మనిషిని ప్రచారంలో ప్రజలు చెబుతున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిల్కా మధుసూదన్ రెడ్డి, జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దర్గాహెునూర్నారులో నిరుపయోగంగా ఉన్న పీహెచ్‌సీ భవనం

**నమస్తే హైదరాబాద్):** మండలంలోని దర్గాహెున్నూరులో రూ. రెండు కోట్లతో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని రెండేళ్ల కిత్రం నిర్మించారు. నేటికీ దాన్ని నియోగించకుండా అధికారులు తాళమేసి ఉంచారు. ఆరోగ్యశాఖ అధికారులు పరికరాలు రాలేదంటూ భవనాన్ని తెరవకుండా అలాగే వదిలేశారు. వైద్య సిబ్బంది విలేజ్ క్లీనిక్‌లో ఇరుకు గదుల్లోనే వైద్యం అందిస్తున్నారు. అందులో సరైన సౌకర్యాలు లేకపోవడంతో రోగులు బళ్లా రి, రూపనగుడి, ఉరవకొండ ప్రాంతలకు పరుగులు తీస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆ ఆసుపత్రి భవనం ప్రారంభించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

### జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలి

- పదేళ్ల పాటుప్రజలను మోసం చేసిన బీ.ఆర్.ఎస్ ను జూబ్లీహిల్స్ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు
- పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్రూం ఇవ్వలేని బిఆర్ఎస్ పార్టీ మళ్లీ సిగ్గు లేకుండా ఓట్లు అడుగుతున్నారు
- కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదలకు సంక్షేమ పథకాలను అందించి అభివృద్ధిని చూయించే పార్టీ
- జూబ్లీహిల్స్ ప్రజల్లో వస్తున్న ఆదరణ చూస్తుంటే నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుస్తారని నాకు నమ్మకం ఉంది
- వెంగళరావు నగర్ డివిజన్ పరిధి లోని జహార్ నగర్ కాలనీలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు, చైర్మన్ జంగా రాఘవరెడ్డి









**నమస్తే హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా నేడు వెంగళరావు నగర్ డివిజన్ జవహర్ నగర్ కాలనీ లోని 212 బూత్ బూత్ పరిధిలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ జంగా రాఘవ రెడ్డి.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తూ జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ పదేళ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది. ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్‌ను జూబ్లీహిల్స్ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. పదేళ్లలో రేషన్ కార్డు ఇచ్చారాసన్న బియ్యం ఇచ్చారాడబుల్ బెడ్రూం ఇచ్చారాఅని ప్రజలను అడిగితే ప్రజలే లేదు అని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ పేదవారికి అండగా నిలిచే పార్టీ.సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు కానీ బీఆర్ఎస్ నేతలు పదేళ్లు దోచుకున్నారు.ఆ దోపిడి భరించలేక ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని తిరిగి తీసుకొచ్చారు అభివృద్ధి,సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీనే జూబ్లీహిల్స్ ప్రజల్లో వస్తున్న ఆదరణ చూస్తుంటే నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుస్తారని నాకు నమ్మకం ఉంది. యువ నాయకుడైన మా అభ్యర్థి నవీన్ యాదవ్ ని ఇక్కడి ప్రజలు గెలిపించి కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తారని నాకు పూర్తి విశ్వాసం ఉంది అన్నారు. నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతి గుర్తుకి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల గురించి కేటీఆర్ మాట్లాడటం హాస్యాస్పదం

### ఆనాడు విమానాల్లో విహరించి.. ఈనాడు ఆటోల్లో తిరుగుతున్న కేటీఆర్

### టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్



**నమస్తే హైదరాబాద్ :** బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు ఆకాశంలో విమానాల్లో విహరించిన ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఇవాళ అధికారం పోగానే ఆటోల్లో తిరగడం, ఆటో డ్రైవర్ల గురించి మాట్లాడటం హాస్యాస్పదమని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ అన్నారు. హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా రహమత్ నగర్ న్యూటన్ పబ్లిక్ స్కూల్ ప్రాంతంలోని వాడవాడలా ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆనాడు ఎన్నికల సమయంలో వాగ్దానం చేసిందన్నారు. ఇందులో భాగంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించి, విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. పేద మహిళలకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారిందని, ప్రభుత్వానికి మంచిపేరు వస్తున్నదన్నారు.అదేవిధంగా బడుగు,బలహీన వర్గాల పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్లు తదితర అనేక సంక్షేమ పథకాలను సక్సెస్ ఫుల్ గా అమలు చేస్తుంటే, చూసి ఓర్వలేని ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని బండి సుధాకర్ గౌడ్ పేర్కొన్నారు. సంక్షేమం అంటేనే కాంగ్రెస్ పార్టీ... కాంగ్రెస్ పార్టీ అంటే విలువల కోసం, ఇచ్చిన మాట కోసం పనిచేసే ప్రభుత్వం అని ప్రతిపక్షాలు గుర్తెరిగి మాట్లాడాలని ఆయన హితవు పలికారు.బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను ధ్వంసం చేసి, దండుపాళ్యం బ్యాచ్ లాగా దోచుకొని, దాచుకున్న ఘనత కేటీఆర్ కుటుంబానిదేనన్నారు. ప్రజల బాగు కోసం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓట్లు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత ఈ నియోజకవర్గ ప్రజలపైనే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీపై, ప్రభుత్వంపై అవాకులు, చెవాకులు పేలుతున్న బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు ప్రజలు తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని బండి సుధాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ ఇంటింటి ప్రచారంలో ఆయన వెంట ప్రముఖ సంఘ సేవకులు పీటర్ పాల్, మౌనిక, శ్యాం, బండి జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ కార్యాలయం ... నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన...

### 7వ జోన్ డిఐజి ఎల్ ఎస్ చౌహన్





**నమస్తే హైదరాబాద్ :** మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయం మరియు నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ తనిఖీలో భాగంగా 7వ జోన్ డీఐజీ ఎల్ ఎస్ చౌహన్ గారు అన్ని రికార్డ్స్ లను మరియు వివిధ విభాగాలను తనిఖీ చేయడం జరిగిందని అలాగే అన్ని రికార్డ్స్ పరిశీలించిన అనంతరం సక్రమంగా ఉన్నాయని మంచిగా పని చేసి మీ జిల్లాకి మంచి పేరు తేవాలని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు , ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు నాగర్కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్ నాగర్ కర్నూల్ సీఐ అశోక్ రెడ్డి , డి సి ఆర్ బి సి ఐ ఉపేందర్ రావు , ఎస్బిసిఐ కనకయ్య నాగర్ కర్నూల్ ఆర్ ఐ జగన్ తో పాటు జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులు పాల్గొనడం జరిగింది

# ఖిలా వరంగల్ తూర్పు కోటలో దారుణం

### మద్యం మత్తులో స్నేహితుల మధ్య ఘర్షణ

### సాయి అనే యువకుడు మృతి

### ఘర్షణకు గల కారణాలు తెలియాల్సి ఉంది



**నమస్తే హైదరాబాద్ :** ఖిలా వరంగల్ తూర్పు కోట ప్రాంతంలో ఆదివారం రాత్రి జరిగిన ఘర్షణ దారుణానికి దారితీసింది. స్నేహితుల మధ్య, మద్యం మత్తులో తలెత్తిన తగవులో, సాయి అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. సహచరులు అతడిని చికిత్స కోసం ఎంజీఎం ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యంలోనే అతడు మృతి చెందినట్లు సమాచారం. ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న మిల్స్ కాలనీ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఘర్షణకు కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది. సాయి కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

## అట్టహాసంగా పంచకూట శివాలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం..ఆలయ కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి వెల్లడి.



**నమస్తే హైదరాబాద్ :** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని ప్రాచీన పంచకూట శివాలయంలో పునః నిర్మాణం తర్వాత ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలను అట్టహాసంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి మీడియాకు తెలిపారు.అనంతరంఆలయ కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి మీడియాతో మాట్లాడుతూకార్తీకమాస మహొత్సవాన్ని పురస్కరించుకొని పంచకూట శివాలయంలో మంగళవారం బ్రహ్మోత్సవాలు వేద పండితుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.మొదటగా ఉదయం వినాయక పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి గోపూజ,ఏకాదశి రుద్రాభిషేకం,మహా మృత్యుంజయ హోమం,అనంతరం మధ్యాహ్నం భక్తులకు మహా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంకాలం శివపార్వతుల కళ్యాణం అట్టహాసంగా నిర్వహించినట్లు చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి తెలిపారు.శివపార్వతుల కల్యాణ మహొత్సవాన్ని గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శివాలయ పునర్నిర్మాణం కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి,ప్రధాన కార్యదర్శి రేవూరి తిరుపతిరెడ్డి,గౌరవ అధ్యక్షులు తోట రఘు, వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు సాగర్, దేవేందర్ రెడ్డి, సంపత్,కిషోర్ కుమార్,భగవాన్ రెడ్డి, రవీందర్ రెడ్డి,ఎర్ర తిరుపతిరెడ్డి,కార్యదర్శులు కుమారస్వామి, సత్యనారాయణ,మందల తిరుపతిరెడ్డి,వెంకటేశ్వర్లు,శ్రీనివాస్,సుదర్శన్,ప్రభాకర్, సహాయ కార్యదర్శులు జయపాల్ రెడ్డి,శివప్రసాద్, రాజేష్,రమేష్, సలహాదారులు రాఘవేందర్,సాంబ రెడ్డి, ఆదిరెడ్డి,రాజు,సుధాకర్ రెడ్డి, రాజు,మహిళా కమిటీ సభ్యులు మంజుల, రాణిశ్రీ,స్రవంతి,రూపదేవి, భారతి,అన్నపూర్ణ, ఊర్మిళాదేవి,ప్రధాన అర్చకులు శివ కిరణ్ శర్మ, అర్షకులు రవీందర్ శర్మ, శ్రావణ్ శర్మ,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతి భద్రతకు భంగం కలిగిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు....

### మాడుగుల.తహసీల్దార్ మద్గుల్. సిఐ వేణుగోపాల్.







**నమస్తే హైదరాబాద్ :** మాడుగుల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ ఆందుగుల్ మరియు ఇర్విన్ గ్రామాలలో చట్టం మరియు శాంతి భద్రతకు భంగం కలిగిస్తున్న వ్యక్తులపై మాడుగుల సిఐ వేణుగోపాల్ ఎస్సై రాఘవేందర్ కఠిన చర్యలు చేపట్టారు.ఈ వారంలో మాడుగుల పోలీస్ స్టేషన్ అందుగుల మరియు ఇర్విన్ గ్రామానికి చెందిన మొత్తం 24మంది నిందితులను గుర్తించి, వారిని తహసీల్దార్ మద్గుల్ సమక్షంలో బౌండ్ ఓవర్ చేశారు. ఇసుక అక్రమ రవాణా, అలాగే ప్రజా శాంతి భద్రతకు భంగం కలిగించే చర్యలపై పోలీసులు కఠినంగా వ్యవహరించరని హెచ్చరిస్తున్నారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి, అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని మద్గుల్ విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల సిఐ వేణుగోపాల్ ఎస్సై రాఘవేందర్ పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ఎఫెక్ట్.. తెలంగాణలో భారీ వర్షాలు




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రానికి వాతావరణ శాఖ అధికారులు భారీ హెచ్చరిక జారీ చేశారు. మొంథా తుఫానుతో తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. వాయుగుండం తీరం దాటితే తెలంగాణలోని పలు ప్రాంతాలలో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఇవాళ్టి(మంగళవారం) నుంచి 29, 30తేదీలలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడనున్నట్లు చెప్పారు. ఇదిలా ఉంటే ఇప్పటికే.. పలు జిల్లాల్లో మోస్తారు వర్షాలు కురుస్తున్నాయి.

దక్షిణ, మధ్య తెలంగాణ మ్యాప్‌లో ముఖ్యంగా ఎరుపు రంగులో మార్క్ చేయబడిన జిల్లాల్లో చాలా భారీ వర్షం పడనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కొన్ని చోట్ల 90–150 మి.మీ వర్షాలు పడతాయని పేర్కొన్నారు.

నీలం రంగులో మార్క్ చేయబడిన జిల్లాల్లో భారీ వర్షాలు కొనసాగుతాయన్నారు. కొన్ని చోట్ల 40–70 మి.మీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

కాగా, హైదరాబాద్ నగరంలో ఇప్పటికే పలు చోట్ల భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లు, కాలనీలు జలమయం అయ్యాయి. అలాగే.. ఇవాళ(మంగళవారం) కూడా.. నగరంలోని పలు చోట్ల మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఇవాళ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వర్షాలు కురుస్తాయన్నారు. సాయంత్రం తరువాత వర్షాలు తగ్గే అవకాశం ఉన్నట్లు చెప్పారు. వర్షాల నేపథ్యంలో.. అధికారులు అప్రమత్తం అయ్యారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే.. వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరుతున్నారు..

ఏపీలో మొంథా తుఫాన్.. అసలు 'మొంథా' అంటే అర్థం ఏంటి?

ఏపీలో మొంథా తుఫాన్.. అసలు 'మొంథా' అంటే అర్థం ఏంటి?

ఆంధ్రప్రదేశ్ : రాష్ట్రాన్ని మొంథా తుఫాన్ ముంచెత్తింది. "ప్రజలు జాగ్రత్తగా ఉండండి. ఇళ్ల నుంచి అత్యవసరమైతే తప్పా బయటకు రాకండి" అని అధికారులు తెగ చెప్తున్నారు. రాష్ట్రంలో కూడా తుఫాన్ కారణంగా వర్షాలు దంచికొడుతున్నాయి. అసలు ఈ తుఫాన్‌కు ఆ పేరు ఎవరు పెట్టారు..? మొంథా అంటే అర్థం ఏంటని చాలా మందికి డౌట్. 'మొంథా' అనే పేరును థాయ్‌లాండ్ సూచించింది. థాయ్ భాషలో 'మొంథా' అంటే "సువాసన కలిగిన పుష్పం" అని అర్థం.

54 రైళ్లను రద్దు చేసిన దక్షిణ మధ్య రైల్వే

మొంథా తుపాను.. 54 రైళ్లను రద్దు చేసిన దక్షిణ మధ్య రైల్వే

మొంథా తుపాను ముంచుకొస్తున్న నేపథ్యంలో, దక్షిణ మధ్య రైల్వే ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. విజయవాడ డివిజన్ మీదుగా వెళ్ళే 54 రైళ్లను రద్దు చేశారు. మంగళవారం, బుధవారం విజయవాడ, గుంటూరు, నర్సాపురం, కాకినాడ, విశాఖ, ఒంగోలు నుండి బయలుదేరాల్సిన ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లు రద్దు చేసింది. కాగా ఇప్పటికే 43 రైళ్లను రద్దు చేసినట్లు ప్రకటించింది.

అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలుమొంథా తుఫాను ప్రభావంతో తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని %×వీణ% హెచ్చరించింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటు, మంత్రులు ఉత్తమ్కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సాయంత్రం 5 గంటలకు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు.

# స్కాలర్షిప్లు ప్రభుత్వ బిక్ష కాదు – విద్యార్థుల హక్కు

**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ....**

**కల్వకుర్తి కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా**



**నమస్తే హైదరాబాద్ :** విద్యార్థుల స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలకై ఎమ్మెల్యే స్పందించాలి. కల్వకుర్తి కార్యదర్శి అక్కి వంశీ గౌడ్ ఈ సందర్భంగా కల్వకుర్తి కార్యదర్శి అక్కి వంశీ గౌడ్ మాట్లాడుతూ ..విద్యారంగంలో మంచి మార్పులు తీసుకొస్తామని,అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవతితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7% నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13% నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు.తెలంగాణ రాష్ట్రం లో 90% మంది విద్యార్థులు ఎస్సీ ఎస్టీ బీసీ బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని,వారందరూ కూడా ఫీజ్ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ మీద ఆధారపడి విద్యను అభ్యశిస్తున్నారన్నారు.కానీ ఈ ప్రభుత్వం సుమారు 8600 కోట్ల రూపాయలు పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల దగ్గర నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని,విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చాయని, అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలందరూ ఈ స్కాలర్షిప్ విషయంలో స్పందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ ప్రశాంత్ యాదవ్ నగర సంయుక్త కార్యదర్శి హరి కృష్ణ, శివరాం శ్రీకాంత్ మోహన్ కార్యకర్తలు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కురుమూర్తి జాతర సందర్భంగా భక్తులకు భద్రత కోసం కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు....

**జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ..**






**నమస్తే హైదరాబాద్ :** మహబూబ్‌నగర్ జిల్లా "చిన్న తిరుపతి"గా ప్రసిద్ధి గాంచిన కురుమూర్తి స్వామి జాతర సందర్భంగా భక్తుల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విశాలమైన పోలీస్ ఏర్పాట్లు చేయబడ్డాయి.ఈ సందర్భంగా ఈ రోజు మొదటగా ఉద్దాల మండపం మరియు ఉద్దాలు తీసుకొని వెళ్ళే రూట్ మొత్తం పరిశీలించి అనంతరం కురుమూర్తి దేవస్థానం ప్రాంగణంలోని పోలీస్ ఔట్‌పోస్ట్ వద్ద బందోబస్తు నిమిత్తం వచ్చిన పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ బృందానికి బ్రీఫింగ్ ఇవ్వడం జరిగింది.ఎస్పీ మాట్లాడుతూ...జాతర సమయంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, దైవదర్శనార్థం సాఫీగా వెళ్లేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయి. సిబ్బంది అందరూ తమ విధులను క్రమపద్ధతిలో, షిఫ్ట్ వైస్‌గా నిర్వహించాలి. ట్రాఫిక్ నియంత్రణలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి," అని తెలిపారు.అలాగే జాతర సమయంలో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో పిక్‌పాకెట్‌లు, దొంగతనాలపై పహారా వేసేందుకు మఫ్టీ పార్టీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మహిళలు, చిన్నపిల్లలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు గురికాకుండా ఉద్దాల సందర్భంగా 680 మంది పోలీసు సిబ్బందిని మోహరించామని ఎస్పీ జానకి పేర్కొన్నారు.జాతర ప్రాంగణం మొత్తం సీసీ కెమెరాల నిగ్రహంలో ఉండి, 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. భక్తులు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే కంట్రోల్ రూమ్‌లో తెలియజేయవచ్చు లేదా డయల్ 100 ద్వారా సహాయం పొందవచ్చని ఎస్పీ జానకి ఐపిఎస్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్ బి.రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, డిసిఆర్బి డిఎస్పి రమణా రెడ్డి, డిటిసి డిఎస్పి గిరిబాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, మరియు భారీ సంఖ్యలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.జిల్లా ప్రజలందరికీ కురుమూర్తి స్వామి జాతర శుభాకాంక్షలు తెలియజేస్తూ భక్తుల భద్రత మా ప్రాధాన్యం అని ఎస్పీ జానకి తెలిపారు.

# మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే శ్రీ. తన్నీరు హరీష్ రావు పితృవియోగం



**నమస్తే హైదరాబాద్ :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే శ్రీ. తన్నీరు హరీష్ రావు పితృవియోగం- పరామర్శించి నివాళులు అర్పించి, ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసిన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు ..మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన నేత శ్రీ. తన్నీరు హరీష్ రావు తండ్రి అయిన శ్రీ. తన్నీరు సత్యనారాయణ ఈరోజు ఉదయాన్నే స్వర్గస్తులైన. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు హైదరాబాదులోని వారి స్వగృహంనకు వెళ్లి సత్యనారాయణ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారునివాళులు అర్పించిన వారిలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, ఆర్మూరు మాజీ శాసనసభ్యులు ఆశన్న జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు..

# నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం



**నమస్తే హైదరాబాద్ :** మంగళవారం సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మోతె మండలం రాఘవపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మండవ గోపయ్య కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొని ఆశీర్వధించిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఇట్టి కార్యక్రమం లో గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంధువులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్మారక దినోత్సవ వేడుకల దృష్ట్యా అవగాహన ర్యాలీ ..




**నమస్తే హైదరాబాద్ :** మంగళవారం 28.10.2025న, పోలీస్ కమిషనర్, రాచకొండ. జి.సుధీర్ బాబు, ఐపీఎస్ మార్గదర్శకాల ప్రకారం, రాచకొండలోని మహిళా భద్రతా విభాగం, కుషాయిగూడలోని రాడికా ఎక్స్ రోడ్‌లోని ఒమేగా జూనియర్ కళాశాలలో పోలీసు స్మారక దినోత్సవ వేడుకల దృష్ట్యా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. యువత దృష్టి మరల్చడం, మహిళా భద్రత, వేధింపు, బెదిరింపులు, సోషల్ మీడియా దుర్వినియోగాలు, ర్యాగింగ్ వ్యతిరేకత. మాదకద్రవ్యాల దుర్వినియోగం. సంబంధిత చట్టాలు మరియు అటువంటి నేరాలను నివారించడానికి తీసుకోవలసిన భద్రతా చర్యలపై టి. ఉషా రాణి డిసిపి, మహిళా భద్రత, రాచకొండ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అటువంటి నేరం జరిగిన వెంటనే రాచకొండ పోలీసులకు వాట్సాప్ హెల్ప్‌లైన్ నంబర్లు 8712662111 కు సమాచారం సందేశం పంపాలని లేదా సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నంబర్ 1930 కు కాల్ చేయాలని వారు సమావేశానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో, వెంకటేశ్వర్లు.ఏ సి పి.ఎం.ముని ఇన్‌స్పెక్టర్, ఎం.రాజు ఎస్సై, మరియు షీ టీం కుషాయిగూడ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు చోరీపై అవగాహన మరియు సంతకాల సేకరణ సదస్సు



**నమస్తే హైదరాబాద్ :** ఈరోజు పశ్చిమ నియోజకవర్గం కాజీపేట 47 డివిజన్లో ఓట్ చోరీ అవగాహన మరియు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమం ఏఐసిసి ఆదేశాల మేరకు మరియు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, పిలుపుమేరకు డీజిల్ కాలనీ 47 డివిజన్ ఖాజీపేటలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం 47 డివిజన్ షేక్ అస్గర్ ఆధ్వర్యంలో, కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో, హనుమకొండ జిల్లా జనరల్ సెక్రటరీ ఇప్ప శ్రీకాంత్, తమ్ముడి మధు మానస, మైసారపు సిరిల్ లారెన్స్,47 డివిజన్ వైస్ ప్రెసిడెంట్ కొమురవెల్లి రమేష్,మైనార్టీ జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ బిలాల్, తిరుపతి శ్రీనివాస్, గరిగ శివ, కృష్ణ,వెంపటి నాగ మహేష్,బర్ల రాజ్ కుమార్,దొంగల కుమార్ యాదవ్ ,ఇమ్మడి రవి, సిలువూరిమల్లికార్జున,గోనెల అనిల్ కుమార్, మొహమ్మద్ అలీముద్దీన్, దార్ల రాజ్, మహమ్మద్ అజారుద్దీన్ కుమార్,సంఘాల ప్రదీప్, కుమార్,దయాసాగర్,కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

# నేలకూలిన భారీ వృక్షం

**నమస్తే హైదరాబాద్** మండలంలో నీ పెద్దపవని, కావలి మధ్య నిలిచిన రాకపోకలు

లింగసముద్రం

మెంతా తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని పెద్దపవని గ్రామంలో కొద్దిసేపటి క్రితం ఏళ్ల తరబడి నాటి వేపచెట్టు బస్టాండ్ సమీపంలో మంగళవారం కుప్ప కూలింది. దీంతో కావలి పెద్ద పవనీ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.



# తుఫాన్ లలో కూడా అంతరాయం లేని విద్యుత్ సరఫరా దిశగా చర్యలు.....

## రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు...



**నమస్తే హైదరాబాద్ :** మధిరలో విద్యుత్ రంగం ఆధునీకరణకు నాంది.27.76 కోట్లతో భూగర్భ విద్యుత్ కేబుల్ పనులకు శ్రీకారం.మధిర పట్టణంలో భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా దిశగా చర్యలు చేపట్టామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.డిప్యూటీ సి.ఎం. మంగళవారం మధిర పట్టణంలో పర్యటించి 27.76 కోట్ల వ్యయంతో చేపట్టిన భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం నెరవేరాలంటే విద్యుత్ శాఖ చాలా కీలకమని, ప్రతి రంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకమని అన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని పాలసీలను రూపొందించుకొని ప్రభుత్వం సీరియస్ గా పని చేస్తుందని తెలిపారు.పట్టణ ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించాలని లక్ష్యంతో భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు. మధిర పట్టణ పరిధిలో ముందస్తుగా 27 కోట్ల 76 లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ 3.5 కిమీ 33 కేవి లైన్, 17.3 కిలో మీటర్ల 11కేవి లైన్, 15 కిలోమీటర్ల ఎల్.టీ. లైన్ భూగర్భంలో వేయడం జరుగుతుందని అన్నారు.మధిర సబ్ స్టేషన్ నుంచి ఆత్కూరు రింగ్ రోడ్డు, విజయవాడ రోడ్డు లోని హెచ్.పి. గ్యాస్ గోడౌన్ .రెండు వైపులా.వైయస్సార్ విగ్రహం నుండి అంబర్ పేట చెరువు వరకు ప్రస్తుత 11 కేవి ఓవర్ హెడ్ లైన్లను భూగర్భంలో మార్చుటకు ప్రతిపాదించామని, నందిగామ బైపాస్ రోడ్డు హెచ్.పి. పెట్రోల్ బంకు నుండి డంప్



యార్డ్ వరకు భూ గర్భ విద్యుత్తు లైన్ పనులు ప్రతిపాదించామని అన్నారు.భూగర్భ విద్యుత్ లైన్లు వేయడం వల్ల మధిర పట్టణంలో వైర్లు వేలాడకుండా అందంగా కనపడుతుందని, కాలుష్యం, విద్యుత్ ప్రమాదాలు తగ్గుతాయని, రోడ్ల పక్కన మంచి చెట్లు పెంచుకోవచ్చని అన్నారు. భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యుత్ అంబులెన్స్ లను ట్రాన్స్ ఫార్మర్ తో సహా అవసరమైన సామాగ్రి, టెక్నిషియన్స్ తో ఏర్పాటు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కనీసం ఒక విద్యుత్ అంబులెన్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. విద్యుత్ సమస్యలపై 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే హాజరు కావడం జరుగుతుందని అన్నారు.ఇందిరా గిరి జల వికాసం క్రింద సోలార్ పంప్ సెట్ల ద్వారా సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రీన్ ఎనర్జీ పెంపు లక్ష్యంగా ప్రత్యేక పాలసీ తీసుకొని వచ్చామని, మహిళా సంఘాలతో రూరల్ ప్రాంతాల్లో విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర హస్తకళల సంస్థ అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసాచారి, ఆర్ అండ్ బి ఇఇ తానేశ్వర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారుల నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ నరసింహా ఐపిఎస్.

**రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రయాణ సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి.**

**వాహనాలపై నిలబడి ప్రయాణం చేయడం ప్రమాదం.**

**సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారులు ముందుకు రావాలి.**

**కె.నరసింహ, ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.**




**నమస్తే హైదరాబాద్ :** మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారుల నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించి గత నెలలో జరిగిన నేరాల స్థితిగతులను సమీక్షించారు. అనంతరం కేసు దస్త్రాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. నేర నిరూపణలో సిబ్బంది సాంకేతిక సామర్థ్యం కలిగి ఉండాలి, పిర్యాదులపై త్వరగా స్పందించి సంఘటనా స్థలానికి త్వరగా చేసుకోవాలి, రాత్రిళ్ళు పెట్రోలింగ్ పటిష్టంగా ఉండాలి, కేసులు పెండింగ్ లేకుండా వేగంగా దర్యాప్తు చేయాలి, కేసుల్లో నేరస్తులకు త్వరగా శిక్షలు పడేలా పని చేయాలి, పోక్సో కేసుల్లో, మహిళా సంభంద కేసుల్లో వేగంగా దర్యాప్తు చేసి కోర్టులతో సమన్వయంగా పని చేసి నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేయాలి. పోలీసు పని విభాగాల్లో సమర్థవంతంగా పని చేయాలి, పోలీసు వేగవంతమైన సేవలు అందించినప్పుడే ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో ఒక్క ప్రాణం కూడా పోకుండా సిబ్బంది పని చేయాలని ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ వాహన దారులను ప్రజలను రోడ్డు భద్రత పట్ల అప్రమత్తం చేయాలని సూచించారు. నేరాల నివారణలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఎక్కువ మొత్తంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రజలను, వ్యాపారులను ప్రోత్సహించాలి అని తెలిపినారు.
ప్రయాణ సమయంలో ప్రజలు వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ప్రమాదాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వాహనాలపై నిలబడి ప్రయాణం, ఎక్కువ మంది ప్రయాణం చేయడం ప్రమాదమని గుర్తు చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు అక్రమ రవాణాలకు పాల్పడితే అలాంటి వారిని ఉపేక్షించమని హెచ్చరించారు. పని విభాగాల నిర్వహణలో అధికారులకు రివార్డ్స్ అందించడం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ పని విభాగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ గత నెలలో కేసుల దర్యాప్తు, ఇన్వెస్టిగేషన్ లో బాగా పని చేసిన కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ శివశంకర్ ను, సూర్యాపేట టూ టౌన్ ఎస్సై శివతేజ ను, అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ లను ఎస్పి అభినందించి రివార్డ్ అనించారు. పోలీస్ వాహనాల నాణ్యతను, కండిషన్ ను తనిఖీ చేసిన ఎస్పి నరసింహ ఐపిఎస్. బాధితులకు వేగవంతంగా పోలీసు సేవలు అందించడంలో పోలీసు వాహనాలు కీలకం అని ఎస్పి తెలిపినారు. పోలీసు వాహనాలను తనిఖీ చేశారు. ప్రజలకు సేవలు అందించే అవహనాలు పూర్తి కండిషన్ లో ఉండాలని వాటిని ఎక్కువ కాలం ఉపయోగించాలి ఎప్పటికప్పుడు నాణ్యత పరిశీలించుకోవాలి, సర్వీసింగ్ చేయించాలని డ్రైవర్లకు ఎస్పి సూచించారు. పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయాలని పోలీస్ మోటార్ ట్రాన్స్పోర్ట్ అధికారిని ఎస్పి ఆదేశించారు. ఈ సమావేశం నందు జిల్లా అడ్మిన్ అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్, డిసిఆర్బి డిఎస్పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, ఇన్స్పెక్టర్లు శివశంకర్, ప్రతాప్ లింగం, రామకృష్ణా రెడ్డి, చరమందరాజు, నాగేశ్వరరావు, నరసింహారావు, రాజశేఖర్, వెంకటయ్య, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఎస్సై లు, ఐటి కోర్ సిబ్బంది, డిసిఆర్బి సిబ్బంది ఉన్నారు.

# అభయాంజనేయ స్వామి దేవాలయం లో విశేష పూజలు, అన్నదానం





**నమస్తే హైదరాబాద్ చిలుకూరు మండల రిపోర్టర్**సూర్యాపేట జిల్లా కోదాడ నియోజక వర్గ చిలుకూరు మండల కేంద్రంలోని
చిలుకూరు కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో ఈ రోజు మంగళవారం, అక్టోబర్ నెల 28 వ తేదీ, కార్తీక మాసం మొదటి మంగళవారం రోజు శుభ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని , ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించారు. అన్నదానం చేయించిన దాతలు మఠంపల్లి వాస్తవ్యులు శ్రీ అమరోజు సైదులు, కృష్ణ వేణి దంపతులు వారి పిల్లలు అమృత,వర్షిణి, దివ్యశ్రీ, మరియ కోదాడ వాస్తవ్యులు శ్రీ ఎర్రపాటి తరుణ్ శ్రీ తండ్రి రవికుమార్, వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఆలయం కమిటీ వారిచే అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజ లు చేసారు. ఇట్టి కార్యక్రమం లో ఆలయం ఛైర్మన్, కమిటీ సభ్యులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .ఆ తర్వాత ఆలయం అర్చకులు భక్తుల కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం 12 గంటకు భక్తులు కు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు దాదాపు 500 వందల పై చిలుకు అన్ని ప్రసాదాన్ని స్వీకరించారు.ఆలయం సంప్రదాయం ప్రకారం ఆలయం అర్చకులు రజనీ కాంత్ ఆచార్య , కమిటీ సభ్యులు కు స్వామి వారి ఆశీస్సులు తో సన్మానం చేసి ఆశీర్వాదం అందజేసారు.ఇట్టి కార్యక్రమం లో ఆలయం ఛైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు,బొమ్మిరెడ్డి సమ్మిరెడ్డి, కొడారు శ్రీనివాసరావు, లక్ష్మయ్య, కట్టెకోల చంద్రయ్య, గోపయ్య, వీరభద్రం, సుశీల,, లక్ష్మీ, రోజా భవానీ, లక్ష్మీ ,లావణ్య మంగమ్మ పద్మ, రమేష్ మరియు గ్రామం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అంకమ్మ తల్లి రూముల నిర్మాణానికి ఆటంకం లేదు ు ఆలయ ఈవో కార్తీక్

**నమస్తే హైదరాబాద** శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించే వ్యాపార సముదాయాల శాశ్వత రూముల నిర్మాణానికి ఎటువంటి ఆటంకం లేదనీ ఆలయ నిర్వహణఅధికారి కార్తీక్ తెలిపారు. గత నెల 24వ తేదీన కోర్ట్ ఆర్డర్ వచ్చింది. ఈ కోర్టు ఆర్డర్ ప్రకారం ఆలయ ప్రాంగణం మొత్తం 2.30 సెంట్లు. అందులో 1.52 ఎకరాల లో మాత్రమే నిర్మాణాలు చేపట్టవద్దని కోర్టు చెప్పారు.మిగిలిన0.78 సెంట్లలో నిర్మాణాలను చేసుకోవచ్చని చెప్పారు. ఆలయ ప్రాంగణంలో 0.78 సెంట్లలో మాత్రమే రూముల నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. మిగిలిన1.52 ఎకరాల్లో అమ్మవారి తిరునాళ్లలో జరిగే కార్యక్రమాలకోసం ఈ స్థలాన్ని ఉపయోగించుకోవటం జరుగుతుందని తెలిపారు. కఆలయ ప్రాంగణంలో నిర్మించే రూములకు ఎటువంటి ఆటంకం లేదనీ సూచించారు.

# చిలుకూరు కాలువ ఒడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అభిషేకాలు మరియు ఆకు పూజలు.



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం చిలుకూరు గ్రామంలో కాలవొడ్డు శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అక్టోబర్ నెల నాలుగవ మంగళవారం సందర్భంగా స్వామి వారికి ఆలయ కమిటీ చైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు, మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి భక్తిశ్రద్ధలతో అభిషేకాలు ఆకు పూజలు ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా కోదాడ వాస్తవ్యులు ఎర్రపాటి తరుణశ్రీ తండ్రి రవికుమార్, మఠంపల్లి వాస్తవ్యులు అమ్రోజు సైదులు – కృష్ణవేణి, వారి సంతానం అమృత వర్షిని, దివ్యశ్రీ, ముదిగొండ మండలం వెంకటాపురం వాస్తవ్యులు గంటేల నాగేశ్వరరావు – ధనలక్ష్మి, లు కలసి పైన పేర్కొనబడిన కుటుంబాల సభ్యుల ఆధ్వర్యంలో వారి స్వయం సహాయ సహకారంతో సుమారు 500 పైగా భక్తులకు అన్నదాన ప్రసాదములు ఏర్పాటు చేసి ఆలయ కమిటీ చైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు, మరియు కమిటీ సభ్యుల సమక్షంలో భక్తులకు అందజేసినారు. మరియు ఈ అన్నదాన కార్యక్రమానికి ప్రత్యేకంగా చింతలపాలెం మండలం మల్లారెడ్డిగూడెం వాస్తవ్యులు నాగేంద్ర రక్త పరీక్షా కేంద్రం నిర్వాహకులు కొక్కెర ఆదిశేశ్వరరావు – దీపిక దంపతులు, మరియు వారి సంతానం తన్వ నిషిగా, తన్విశ్రీ లు వారి చేతుల మీదుగా 5016/- రూపాయలు ఆలయ కమిటీకి నగదుపూర్వకంగా అందజేసినారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రజనీకాంత్ ఆచార్యులు వారు అన్నదానం కార్యక్రమమును నిర్వహించిన వారికి ప్రత్యేకంగా ఆశీర్వాదము అందించి వారికి తీర్థప్రసాదములు కూడా అందజేసినారు. మరియు అర్చకులు, ఆలయ కమిటీ చైర్మన్, సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాదం దాతలకు ఘనంగా సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రజనీకాంత్ ఆచార్యులు, కమిటీ చైర్మన్ కోడారు వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మాధవరపు లక్ష్మయ్య, మరియు కమిటీ సభ్యులు బొబ్బ సమ్మిరెడ్డి, కట్టెకోల చంద్రయ్య, గోగుల వీరభద్రం, కోడారు శ్రీనివాస్, చేపూరి గోపయ్య, లక్ష్మి, రోజా భవాని, మంగమ్మ, భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ ప్రచారంలో బిఎల్ఆర్.




**నమస్తే హైదరాబాద్ :**జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ ప్రచారంలో బిఎల్ఆర్. యూసుఫ్ గూడ డివిజన్ ఇంచార్జ్ గా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి . మరియు కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణ రెడ్డి .గడపగడపకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేసి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్. మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్టంలో ప్రజా పాలన అందిస్తూ పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుంది అని అన్నారు.. సన్న బియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇడ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రైతు రుణ మాఫీ లాంటి సంక్షేమ పథకాలే నిదర్శనం అని అన్నారు..కావున జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రజా ప్రభుత్వానికి తమ మద్దతు తెలియజేయాలని కోరారు..

# కూలిన ఇల్లు మహిళకు గాయాలు



**నమస్తే హైదరాబాద్** మండలంలో తుఫాను కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని విఆర్ కోట పంచాయతీ బ్రాహ్మణపల్లి గ్రామంలో ఓ ఇల్లు కుప్ప కూలింది. ఈ ఘటనలో గ్రామానికి చెందిన సోమినేని విజయమ్మ అనే మహిళకు గాయాలయ్యాయి. రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు గోడలు తడిసి నాని పోవడంతో ఇల్లు కూలినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆ ఇంట్లో మహిళ ఒక్కరే ఉ ంటున్నారని , మహిళకు గాయాలవడంతో విఆర్ కోటలో ప్రాథమిక వైద్య సేవల ను అందించామని తెలిపారు.



**నమస్తే హైదరాబాద్ :**.గిద్దలూరు మండలం గిద్దలూరు ఆర్టీసీ గ్యారేజ్ లో తుఫాను ప్రభావంతో చెట్టు విరిగి అక్కడే నిలిచిన ఉన్న కారు మీద పడింది కారులో కానీ చుట్టుపక్కల కానీ సిబ్బంది లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నా అధికారులు..

## సహాయక చర్యల లో టౌన్ ఎస్.ఐ శివ నాగరాజు



**నమస్తే హైదరాబాద్ :**తుఫాను ప్రభావంతో కందుకూరు పట్టణంలోని ప్రకాశం కాలనీలో ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో అక్కడ నివసిస్తున్న 2 కుటుంబాల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సహాయక చర్యల లో భాగంగా కందుకూరు టౌన్ ఎస్ఐ శివ నాగరాజు స్పందించి వారి సిబ్బందితో కలిసి ఆ కుటుంబాలని పట్టణంలోని ప్రకాశం కాలనీలో ఉండడానికి సరిగా లేని ఇంటిలో నివసిస్తున్న రెండు కుటుంబాల వారిని కందుకూరు టి.ఆర్.ఆర్ పాలిటెక్నిక్ కాలేజ్ పునరవాస కేంద్రానికి తరలించారు.

# రాకపోకలు జరిగేనా..



**నమస్తే హైదరాబాద్ :** పట్టణంలోని ఉప్పు చెరువు వద్ద ఉన్న టిడ్కో ఇళ్లకు వెళ్లే దారి తుపాను కారణంగా కురుస్తున్న వర్షాలకు రహదారి మరమతులకు గురైంది. దీంతోవాహనాలు రాకపోకలను చేయాలంటే ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. ప్రజలు రాకపోకలకుఅంతరాయం ఏర్పడింది. చుట్టుపక్కల కాలువలన్నీ నిండిపోయి నీరంతా రోడ్డు మీద ప్రవహిస్తోంది.వర్షం పడినప్పుడల్లా ఇక్కడ ఇదే పరిస్తితి.అంతే కాకుండా ఇక్కడ రోడ్ సరిగా లేదనీ,రోడ్ వేయాలని పలుమార్లు కాలనీవాసులు అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఎడతెరపిలేని వర్షాలు.. జనజీవనం అస్తవ్యస్తం

**నమస్తే హైదరాబాద్ :** మొంథా తుపాను రాష్ట్రాన్ని వణికిస్తోంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో కుంభవృష్టిగా వర్షాలు పడుతున్నాయి. మొంథా తుపానుతో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. భారీ వర్షాలకు డ్యాంలు, నదులు, రిజర్వాయర్లు, వాగులు, వంకలు, కాలువలు నిండుకుండుల్లా మారాయి. వర్షాలకు వెయ్యి హెక్టర్లలో వరి, వేరుశెనగ, మినుము, పెసర, కూరగాయల పంటలు నీటమునిగాయి. సముద్రంలో రాకాసి అలలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి. తీరంలో పలు చోట్ల 50 అడుగుల నుంచి 100 అడుగుల మేర సముద్రం ముందుకొచ్చిన పరిస్థితి. మర్రిపాడు మండలం రామానాయుడుపల్లెలో ఈతకెళ్లిన 13 ఏళ్ల బాలుడు మృత్యువాతపడ్డాడు. ఇక వర్షాల నేపథ్యంలో ఈరోజు (మంగళవారం) జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులు రద్దు చేశారు. గ్రామాల్లోనే ఉండాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ యంత్రాంగంతో కలెక్టర్, ఎస్పీ ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు. వర్షాలకు వాగులు, వంకలతో పొంగిపొర్లుతుండటంతో పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. లోతట్టు గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టారు అధికారులు. ఆయా గ్రామాలకు రేషన్ బియ్యం, నిత్యావసర సరుకులతో పాటు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కూడా అందుబాటులో ఉంచారు. అలాగే కండలేరు కింది భాగంలో గ్రామాలను అధికారులు ఖాళీ చేయిస్తున్నారు. కృష్ణపట్నం పోర్టులో 5వ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. కృష్ణపట్నం, జువ్వలదిన్నె హార్బర్‌కు వందలాదిగా పెద్దబోట్లు చేరాయి. ఇక ఎంతటి విపత్తునైనా ధీటుగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమైంది.



# ఆహారం ప్యాకెట్లు అందజేత



**నమస్తే హైదరాబాద్ :** మొంథా తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు శివారు ప్రాంతంలో గుడిసెల్లో ఉన్న పేదలకు మాజీ ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గం వైసీపీ ఇన్ చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు విప్పగుంట రోడ్డు లోని పేదలకు, ఒకటవ వార్డు పొట్ట దగ్గర ఎస్టీలకు ఆహారం పాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోవైసీపీ నాయకులు వైసీపీ పట్టణ అధ్యక్షులు రఫీ, గణేశం గంగిరెడ్డి, నగల నారయ్య, బాలకృష్ణారెడ్డి, వై నాగభూషణం, రహీం, కానాల శివ ప్రసాద్, శ్రీరామ కుమార్ స్వామి, సుభాని, జిలాని, నయీమ్, అన్వర్ తదితరులు ఉన్నారు.

## రాళ్లపాడు కు పెరుగుతున్న వరద ఉధృతి మూడు గేట్లు నీటిని విడుదల



**నమస్తే హైదరాబాద్ :** తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు రాళ్లపాడు ప్రాజెక్టులోనికి భారీగా వరద నీరు రావడంతో సోమవారం అర్ధరాత్రి ఒక గేటు ఎత్తి వెయ్యి క్యూసెక్కుల నీటిని మన్నేరుకు విడుదల చేసినట్లు ప్రాజెక్టు డి.ఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రాజెక్టులోనికి వరద ఉధృతి ఎక్కువగా ఉండడంతో మరో గేటును కూడా ఎత్తి రెండు గేట్ల ద్వారా రెండువేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు చెప్పారు.ఆ సమయంలో ప్రాజెక్టులోనికి మూడువేల క్యూసెక్కులు నీరు వస్తుందని తెలిపారు.నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో మంగళవారం సాయంత్రం మూడో గేటును కూడా ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. మన్నేరు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్ట్ లోనికి వరద ఉధృతి ఎక్కువైనప్పుడు నీటిని మన్నేరుకు విడుదల చేస్తామని తెలియజేశారు.

## ప్రయాణాలు చేయకుండా ప్రజలు సహకరించాలి.. ఎస్ పి హర్ష వర్ధన్ రాజు



**నమస్తే హైదరాబాద్ :** ప్రజల భద్రత కోసం తుఫాన్ కారణంగా భారీ వర్షాలు ప్రభావిత జిల్లాలో రహదారులపై రాష్ట్ర హైవేలలో ప్రైవేటు, వాణిజ్య వాహనాలకు ఆంక్షలు విధించామని జిల్లా ఎస్పీవి. హార్షవర్ధన్ రాజు అన్నారు.ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల మేరకు, మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాల ప్రభావం ఉండే జిల్లాల్లో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని కొన్ని అత్యవసర చర్యలను తీసుకోవడం జరుగుతుందనీ పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో జాతీయ రహదారులపై ప్రయాణించే భారీ వాహనాల రాకపోకలను మంగళవారం రాత్రి 7.00 గంటల నుంచి నిలిపేసామని చెప్పారు.ఆయా %శ్రీ%.జాతీయ రహదారులు, రాష్ట్ర హైవేల్లో ప్రైవేటు, వాణిజ్య వాహనాల ప్రయాణం పూర్తిగా నిషేధించబడుతుందనీ తెలిపారు.వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు ఉపయోగించుకోవాలని లేదా సురక్షిత ప్రదేశాలలో వాహనాలను నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలు అత్యవసర పరిస్థితులు మినహా రోడ్లపై ప్రయాణాలు చేయకుండాసహకరించాలన్నారు. ఈ ఆంక్షలు ఎవరి వ్యక్తిగత అసౌకర్యం కోసం కాకుండా, ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతను కాపాడడమే లక్ష్యంగా అమలులో ఉంటాయని తెలియజేశారు.

తుఫాన్ ప్రభావం తగ్గిన వెంటనే ఈ నిబంధనలను ఉపసంహరించబడతాయనీ తెలియజేశారు.ఈ సమయంలో ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేసారు.వాతావరణ శాఖ, విపత్తు నిర్వహణ సంస్థ, పోలీస్ శాఖ నుంచి జారీ అయ్యే హెచ్చరికలు, సూచనలను పాటించాలని అన్నారు.అత్యవసర పరిస్థితులలోతక్షణ సహాయం కొరకు డయల్ 112కి, పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 , సంబంధిత స్థానిక పోలీసు అధికారులకు సమాచారమివ్వాలని ఆయన కోరారు.

## నేడు పాఠశాలలకు, జూనియర్ కళాశాలకు సెలవు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



**నమస్తే హైదరాబాద్ :** 'మోంథా' తుఫాను నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మంగళవారం ఆయా ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు, అంగన్వాడీ పాఠశాలలకు, ఆయా ప్రభుత్వ, ప్రైవేట్, జూనియర్ కళాశాలకు సెలవు ప్రకటించామనీజిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్తర్వులను ఆయా రకాల పాఠశాలలు, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విధిగా అమలుచేయాలని ఆదేశించారు.

# గుడ్ న్యూస్.. ఆ ఉద్యోగులని విధుల్లోకి తీసుకోవాలి.. సుప్రీం ఆదేశం



**నమస్తే హైదరాబాద్ :** 1200 మంది మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు (పురుష) కు సుప్రీంకోర్టు శుభవార్త తెలిపింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నియమించిన మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లని విధుల్లోకి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇవాళ(మంగళవారం) మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ ఎన్వీ అంజారియాల ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే, 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కారుణ్య కారణాలతో తిరిగి నియమించిన 1,200 మంది నియామకాలపై స్పష్టత ఇచ్చింది సుప్రీంకోర్టు. 2013లో అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు కొట్టివేసింది. అయితే, హైకోర్టు నిర్ణయంపై సుప్రీంకోర్టులో సవాల్ చేశారు మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు. 2002 అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అర్హత ప్రమాణాలు ఖరారు చేసి... నోటిఫికేషన్ జారీ చేయగా... దాన్ని పలువురు అభ్యర్థులు హైకోర్టు, సుప్రీంకోర్టులో అప్పుడు సవాల్ చేశారు. పదోతరగతితో పాటు.. డిప్లొమో ఉన్న వారు అర్హులుగా అప్పటి రాష్ట్ర ప్రభుత్వ నోటిఫికేషన్‌ను సుప్రీంకోర్టు సమర్థించింది. ఇంటర్మీడియట్ అర్హతతో అపాయింట్ అయిన సుమారు 1200 మంది సీనియారిటీ జాబితా ఆధారంగా కోర్టు ఉత్తర్వులతో ప్రభుత్వం టెర్మినేట్ చేసింది. వీరికి న్యాయం చేయడం కోసం మానవతా దృక్పథంతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 2013లో జీఓ నెంబర్ 1207ని తీసుకువచ్చింది. 1200 మంది కారుణ్య నియామకాలని నిబంధనల ద్వారా విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.2013లో తీసుకువచ్చిన జీఓను పలువురు అభ్యర్థులు హైకోర్టులో సవాల్ చేశారు. విచారణ అనంతరం గత ఏడాది నవంబర్‌లో ఏపీ ప్రభుత్వ నిర్ణయాన్ని హైకోర్టు తప్పుపడుతూ జీవోని కొట్టివేసింది. ఈ విషయంపై అర్హులైన అభ్యర్థులు సుప్రీంకోర్టుని ఆశ్రయించి తమకు న్యాయం చేయాలని విన్నవించారు. మానవతా దృక్పథంతో తీసుకువచ్చిన జీవోని అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని సుప్రీంకోర్టుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పష్టం చేసింది. 1200 మందిలో ఏపీలో ఉన్న వారందరినీ విధుల్లోకి తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు చెప్పింది. ఇరువురి వాదనలు విన్న తర్వాత సుప్రీంకోర్టు విచారణ ముగించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ఈరోజు తుది ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర విభజనకు ముందు జరిగిన నియమకాల ప్రక్రియ కాబట్టి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో పాటు తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ ఉత్తర్వులు అమలు చేయాలని జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ ఎన్వీ అంజారియాల ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి గొట్టిపాటి రవికుమార్

**నమస్తే హైదరాబాద్ :** మొంథా తుపాను ని ఎదుర్కొనేందుకు అధికారులందరూ 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశించారు. ఇవాళ(మంగళవారం) భీమవరం కలెక్టరేట్‌లో అధికారులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్, కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ సమీక్షా సమావేశం నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఏ ఒక్క ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. తుపాను అనంతరం పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు మంత్రి గొట్టిపాటి రవి కుమార్. మరోవైపు.. పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఇవాళ(మంగళవారం) పర్యటించారు. పశ్చిమగోదావరి జిల్లాలో పునరావాస కేంద్రాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్, కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. తుపాను నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. పునరావాస కేంద్రంలోని ఏర్పాట్లపై తుపాను బాధితులను అడిగి తెలుసుకున్నారు మంత్రి గొట్టిపాటి రవికుమార్.జిల్లాలోని ప్రతీ పునరావాస కేంద్రంలో ఆహారం, తాగునీరు, మందులు అందుబాటులో ఉంచాలని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. అలాగే, తుపాను కారణంగా కోతకు గురైన పి.ఎం.లంక సముద్ర తీర ప్రాంతాన్ని మంత్రి గొట్టిపాటి, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పరిశీలించారు.



సముద్ర కోత నివారణకు అధికారులు చేపట్టిన పనులను మంత్రి గొట్టిపాటి పర్యవేక్షించారు. లోతట్టు ప్రాంత ప్రజలను ముందుగానే గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని, జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని వెల్లడించారు. విద్యుత్ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉండి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశించారు.

# సినిమా



## గుర్తుపట్టలేనంతగా మారిపోయిన టాలీవుడ్ హీరోయిన్..

పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? దాదాపు 20 సంవత్సరాలు తెలుగులో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. స్టార్ హీరోలతో ఎన్నో హిట్ చిత్రాల్లో నటించింది. 90వ దశకంలో తెలుగు, తమిళంలో అనేక హిట్ చిత్రాల్లో నటించింది. ఆమె మరెవరో కాదు. రవళి.. ఆమె 1990 లో మలయాళ చిత్రం జడ్జిమెంట్ ద్వారా అరంగేట్రం చేసింది. తర్వాత సంవత్సరం జయభేరి సినిమాతో టాలీవుడ్ లోకి వచ్చింది. కెరీర్ ప్రారంభంలో పెద్దగా అవకాశాలు రాలేదు. పెళ్లి సందడి సినిమా ఆమె కెరీర్ మలుపు తిప్పింది. ఈ మూవీతో ఓవర్ నైట్ స్టార్ అయ్యింది. ఒరేయ్ రిక్షా, వినోదం, చిన్నబ్బాయి, ముద్దుల మొగుడు, శుభాకాంక్షలు వంటి చిత్రాల్లో నటించి గురింపు తెచ్చుకుంది. ఆ తర్వాత నెమ్మదిగా అవకాశాలు తగ్గడంతో క్యారెక్టర్ ఆర్టిస్టుగానూ పలు చిత్రాల్లో నటించింది. 2007లో నీలికృష్ణను రవళి పెళ్లి చేసుకుంది. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. ఆమె సోదరి హరిత కూడా నటి కావడం విశేషం. తెలుగులో అనేక సీరియల్స్ చేసింది. చివరిగా తెలుగులో2011లో మాయగాడు చిత్రంలో నటించింది. తెలుగులో వెంకటేశ్, బాలకృష్ణ, మలయాళంలో మోహన్ లాల్ వంటి స్టార్ హీరోలతో నటించింది. చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్న రవళి.. ఇప్పుడు మీడియా ముందుకు వచ్చింది. పెళ్లి తర్వాత తన ఫ్యామిలీతో గడుపుతుంది రవళి. ఇటీవల హీరోయిన్ రోజాతో కలిసి దీపావళి సెలబ్రేషన్స్ చేసుకుంది. రవళి స్వతహాగా తెలుగమ్మాయి. 18 ఏళ్లకే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. దాదాపు 20 ఏళ్లు ఇండస్ట్రీలో రాణించింది. అందమైన రూపం, సహజ నటనతో అడియన్స్ హృదయాల్లో స్థానం సంపాదించుకుంది.





## అమ్మబాబోయ్.. రూ.20 సమోసా తింటే.. రూ.3 లక్షల బిల్లు..

జంక్ ఫుడ్ తినడానికి ఇష్టపడే వారికి ఇది బ్యాడ్ న్యూస్. ఢిల్లీకి చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ శైలేష్ సింగ్ తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. మీరు తక్కువ ధరకే దొరుకుతుందని తింటున్న అనారోగ్యకరమైన ఆహారం చివరకు మీ జేబుకు రూ. 3 లక్షల మేర చిల్లు పెడుతుందని ఆయన అన్నారు. కాస్త హాస్యాన్ని జోడించి ఆయన చేసిన ఈ ఆరోగ్య హెచ్చరిక ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.రూ. 90 వేల సమోసా.. రూ. 3 లక్షల అప్పు


మీరు రోజుకు రూ.20 పెట్టి సమోసా లాంటివి తింటే.. 15 ఏళ్లకు మీకు సుమారు రూ. 90,000 ఖర్చవుతుంది. కానీ అసలు ఖర్చు అది కాదు.. మీరు తినే ఈ అనారోగ్యకరమైన ఆహారం మీ గుండె రక్తనాళాలను పాడు చేస్తుంది. దీనిని ఆయన 400 శాతం వడ్డీతో అప్పు తీసుకోవడంగా అభివర్ణించారు. చివరికి ఈ అప్పును మీరు రూ.3 లక్షల యాంజియోప్లాస్టీ ఆపరేషన్ ద్వారా తీర్చాల్సి వస్తుందని డాక్టర్ సింగ్ హెచ్చరించారు. ఈ హెచ్చరిక ఇప్పుడు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది.

అలవాట్లు మార్చుకోండి

అనారోగ్యకరమైన అలవాట్ల నుండి ఆరోగ్యకరమైన జీవనశైలికి ఎలా మారవచ్చో కూడా డాక్టర్ సింగ్ వివరించారు. ఈ మార్పు ప్రారంభంలో కష్టంగా అనిపించినా, దానిని కొనసాగిస్తే అది రోజువారీ అవసరంగా మారుతుందని అన్నారు. డాక్టర్ సింగ్ మాట్లాడుతూ.. "వాకింగ్ ప్రారంభించిన మొదటి వారం కష్టంగా అనిపించవచ్చు. కానీ 52వ వారం వచ్చేసరికి.. వాకింగ్ చేయకుండా ఉండటం మీకు మరింత కష్టంగా అనిపిస్తుంది. కష్టపడితే కేవలం ఏడు రోజులు మాత్రమే అసౌకర్యం ఉంటుంది.. కానీ పశ్చాత్తాపం మాత్రం జీవితాంతం ఉంటుంది. మీ కష్టాన్ని మీరే ఎంచుకోండి" అని ప్రజలకు సూచించారు.

గుండెకు హాని ఎలా..?

సమోసా లాంటి వేయించిన, తీపి పదార్థాల్లో ఉండే కొవ్వు, చక్కెరలు మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్, కొవ్వు స్థాయిలను పెంచుతాయి. ఇవి రక్తనాళాలలో పేరుకుపోయి, గుండె జబ్బులకు దారి తీస్తాయి. జంక్ ఫుడ్ వల్ల ఊబకాయం కూడా పెరుగుతుంది. ఇది గుండె జబ్బులు, క్యాన్సర్ లాంటి అనేక సమస్యలకు కారణం అవుతుంది. అందుకే జంక్ ఫుడ్ మానేసి పండ్లు, కూరగాయలు తినడం అలవాటు చేసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు.



## ఇది తెలిస్తే నోరెళ్లబెడతారు..

భారతదేశంలో తమలపాకులను శతాబ్దాలుగా ఉపయోగిస్తున్నారు. చాలామంది భోజనం తర్వాత వీటిని నమిలి తింటారు. అయితే.. తమలపాకులకు ఆరోగ్యం %-% మతపరమైన ప్రాముఖ్యత కూడా ఉంది. పూజ నుండి ఆహారం వరకు ప్రతిదానిలోనూ తమలపాకులను చేర్చుతారు. ఆకుపచ్చగా మెరుస్తూ ఉండే సువాసనగల తమలపాకు నోటి పరిశుభ్రతకు మాత్రమే కాకుండా శరీర ఆరోగ్యానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.. కానీ చాలా సార్లు మనం దీనిని సంప్రదాయంలో ఒక భాగంగా మాత్రమే పరిగణిస్తాము. నిజానికి, ఈ చిన్న ఆకులో శరీరాన్ని ఫిట్‌గా ఉంచే అనేక లక్షణాలు దాగున్నాయి. తమలపాకులలో విటమిన్ సి, థయామిన్, నియాసిన్, రిబోఫ్లేవిన్, కెరోటిన్, కాల్షియం, ఫైబర్, ప్రోటీన్లు, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. వీటిలో క్యాంపియోన్, బీటెల్ ఫినాల్ వంటి రసాయన భాగాలు కూడా ఉన్నాయి.. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. పూర్వ కాలంలో తమలపాకు తినడం ప్రాముఖ్యత కేవలం సంప్రదాయం మాత్రమే కాదు.. దానికి వైద్యపరమైన కారణాలు కూడా ఉన్నాయంటున్నారు ఆయుర్వేద నిపుణులు.. తమలపాకును సరైన పరిమాణంలో, సరైన పద్ధతిలో తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. మనం ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉండగలము. తమలపాకు ప్రయోజనాలు %-% దానిని తినడానికి సరైన సమయం, పద్ధతి గురించి ఈ కథనంలో తెలుసుకోండి..

కడుపునకు మేలు చేస్తుంది..

భోజనం తర్వాత తమలపాకు తినడం కొత్త సంప్రదాయం కాదు. తమలపాకులోని సహజ పదార్థాలు జీర్ణవ్యవస్థ సజావుగా పనిచేయడానికి సహాయపడతాయి. కాబట్టి పురాతన కాలం నుండి తమలపాకును వినియోగిస్తున్నారు. ఇది ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. ఉబ్బరం, ఆమ్లత్వం %-% గ్యాస్ వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం..

మారుతున్న వాతావరణం అనేక ఆరోగ్య సమస్యలను తెస్తుంది. తమలపాకులోని యాంటీఆక్సిడెంట్ %-% యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు శ్వాసకోశంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. వేడి నీటిలో ఆకులను మరిగించి ఆవిరి పీల్చడం వల్ల కఫం సడలుతుంది.. దీంతో శ్వాస తీసుకోవడం సులభం అవుతుంది.

మంచి మానసిక స్థితి.. మీరు అలసిపోయినట్లు, చిరాకుగా లేదా నిరాశగా అనిపిస్తే, తమలపాకు తినడం వల్ల మీ మనస్సు ప్రశాంతంగా, రిఫ్రెష్ గా ఉంటుంది.

## రోహిత్, కోహ్లీలను వదిలేయండి: 2027 ప్రపంచ కప్ ప్రణాళికలపై బీసీసీఐకి సూచించిన దిగ్గజాలు

భారత క్రికెట్ దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ల విషయంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఒక కీలకమైన పంథాను అనుసరిస్తోంది. 2027 వన్డే ప్రపంచ కప్‌నకు సంబంధించిన ప్రణాళికలు రూపుదిద్దుకుంటున్న నేపథ్యంలో, ఈ ఇద్దరు సీనియర్ ఆటగాళ్లను ఒత్తిడి లేకుండా వారి ఆటపై దృష్టి పెట్టడానికి 'ఒంటరిగా వదిలేయాలని' మాజీ సెలెక్టర్లు, క్రికెట్ పండితులు బీసీసీఐకి సూచిస్తున్నారు.

ఎందుకు ఈ చర్చ?

ప్రస్తుతం రోహిత్ శర్మ (37), విరాట్ కోహ్లీ (36) వయసులో ఉన్నారు. 2027 ప్రపంచ కప్ నాటికి వారి వయసు ఇంకా పెరుగుతుంది. ఈ నేపథ్యంలో, యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో వీరిద్దరి భవిష్యత్తుపై బీసీసీఐ సెలెక్టర్ల వైఖరిపై కొంతకాలంగా చర్చ జరుగుతోంది.

వన్డే ఫార్మాట్‌లో తమ అద్భుతమైన ఫామ్‌ను, ఫిట్‌నెస్‌ను వారు కొనసాగిస్తున్నప్పటికీ, తరచుగా వారి స్థానంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో రోహిత్ సెంచరీ, కోహ్లీ అర్ధ సెంచరీతో జట్టుకు విజయం అందించారు.లేనిపోని భయాలు సృష్టించొద్దు..

భారత మాజీ చీఫ్ సెలెక్టర్ కృష్ణమాచారి శ్రీకాంత్ బీసీసీఐకి ఒక బలమైన హెచ్చరిక చేశారు. రోహిత్, కోహ్లీలను వారి భవిష్యత్తు గురించి భయం కలిగించవద్దని, వారిని ఒంటరిగా వదిలేయాలని ఆయన స్పష్టం చేశారు.

"వారు ఫిట్‌గా ఉన్నారు, అద్భుతంగా ఆడుతున్నారు. వారికి భయం కలిగించకండి. వారిని ఒంటరిగా వదిలేయండి. వారిద్దరూ జట్టుకు చాలా ముఖ్యమని, 2027



ప్రపంచ కప్ గెలవడానికి వారి చుట్టూ జట్టును నిర్మిస్తామని వారికి చెప్పండి. వారిని ఫిట్‌గా ఉండమని మాత్రమే చెప్పండి" అంటూ సూచించారు.

మరో దిగ్గజ ఆటగాడు సునీల్ గవాస్కర్ కూడా రోహిత్, కోహ్లీల స్థానాలకు మద్దతు తెలిపారు. వారు అందుబాటులో ఉంటే, వారి అనుభవం, సామర్థ్యం దృష్ట్యా వారి పేర్లను 2027 ప్రపంచ కప్ జట్టులో నేరుగా రాయాలని ఆయన అభిప్రాయపడ్డారు. 2027 ప్రణాళికల్లో రోహిత్, కోహ్లీ..

ముఖ్యంగా ఐసీసీ టోర్నమెంట్ల వంటి పెద్ద వేదికలపై ఒత్తిడిని తట్టుకోవడానికి రోహిత్, కోహ్లీల అపారమైన అనుభవం జట్టుకు చాలా అవసరం. వీరిద్దరూ ఇప్పటికే టెస్ట్, టీ20 ఫార్మాట్‌లకు దూరంగా ఉండటంతో, వన్డేలపైనే పూర్తి దృష్టి సారించారు. దీని ద్వారా 2027 ప్రపంచ కప్ వరకు ఫిట్‌నెస్‌ను, ఫామ్‌ను కాపాడుకోవడం సులభతరం అవుతుంది.


శుభ్‌మన్ గిల్‌కు వన్డే కెప్టెన్సీని అప్పగించినప్పటికీ, రోహిత్, కోహ్లీల మార్గదర్శకత్వం కొత్త నాయకుడికి చాలా విలువైనదిగా ఉంటుంది. ఈ ఇద్దరు దిగ్గజాలను వారి ఆట ఆడేందుకు స్వేచ్ఛనిచ్చి, వారి అనుభవాన్ని 2027 ప్రపంచ కప్ విజయం కోసం ఉపయోగించుకోవాలనేదే మెజారిటీ మాజీల అభిప్రాయం. బీసీసీఐ ఈ సలహాను ఎంతవరకు పరిగణనలోకి తీసుకుంటుందో వేచి చూడాలి.

## తీవ్రమైన శ్రేయాస్ అయ్యర్ గాయం..

ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో భారత మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ శ్రేయాస్ అయ్యర్ గాయపడ్డాడు. క్యాచ్ తీసుకున్న తర్వాత ఆ ఆటగాడు తీవ్రంగా గాయపడ్డాడు. ఫలితంగా అతను ఐసీయూలో చేరాడు. అయితే, అతని పరిస్థితి ఇప్పుడు మెరుగుపడుతోంది. అతను వేగంగా కోలుకుంటున్నాడు. ఇంతలో, శ్రేయాస్ గాయం తీవ్రతను వివరిస్తూ బీసీసీఐ కొత్త మెడికల్ అప్‌డేట్‌ను విడుదల చేసింది.

అక్టోబర్ 25న ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డే సందర్భంగా శ్రేయాస్ అయ్యర్ ఉదర భాగంలో తీవ్ర గాయమైందని బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా తెలిపారు. ఆయన ప్లీహంలో రక్తస్రావం జరిగింది. అదృష్టవశాత్తూ, గాయాన్ని వెంటనే గుర్తించి రక్తస్రావం ఆగిపోయింది.

అక్టోబర్ 28న శ్రేయాస్ అయ్యర్‌కు రెండవ స్కాన్ జరిగిందని, అతని పరిస్థితి గణనీయంగా మెరుగుపడిందని బీసీసీఐ తెలిపింది. అతను ఇప్పుడు కోలుకుంటున్నాడు. బీసీసీఐ వైద్య బృందం సిడ్నీ, భారతదేశంలోని నిపుణులైన వైద్యులను సంప్రదిస్తూనే ఉంటుందని, అయ్యర్ ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తామని తెలిపింది. శ్రేయాస్ అయ్యర్ గాయం కారణంగా దక్షిణాఫ్రికా వన్డే సిరీస్‌లో ఆడటం అతనికి కష్టంగా మారింది. అతని స్థానంలో రజత్ పాటిదార్‌ను పరిగణించవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..